


RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :114 | ఆదివారం ఆగస్ట్ 16, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 6 | వెల-5

# భాజపా, బీఆర్ఎస్

## ఒకే నాణేనికి బొమ్మా బొరుసు: సీఎం రేవంత్

### రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక

- కాంగ్రెస్ హయాంలోనే రైతు రాజయ్యాడు: సీఎం
- 37 నెలల్లో 70 లక్షల మంది రైతులకు రూ.36 వేల కోట్ల రైతుబంధు
- 32 నెలల్లో వడ్లు కొనుగోలుకు రూ.90 వేల కోట్లు చెల్లింపు
- రైతులకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.35 వేల కోట్లు
- మహిళలకు ఈసారి చిలకపచ్చ చీరలు పంపిణీ
- నిరుద్యోగులు ప్రలోభాలకు గురికావొద్దు: రేవంత్
- ఆరు నెలలకు ఒకసారి ఉద్యోగ నోటిఫికేషన్లు: సీఎం
- విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్తున్నాం



సంగారెడ్డి: భాజపా, బీఆర్ఎస్ పార్టీలు ఒకే నాణేనికి బొమ్మా బొరుసుల్లాంటివని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ఏనాడైనా పేదలకు సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన చేశాయా? అని ప్రశ్నించారు. సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు.

"రేషన్ కార్డు అనేది కేవలం బియ్యం తెచ్చిపెట్టే సాధనం మాత్రమే కాదు.. ఇది ప్రజల ఆత్మగౌరవం. ఎక్కడికి వెళ్లినా ఆకలి తీర్చే కార్డు. రేషన్ అనే వ్యవస్థను ప్రారంభించిందే కాంగ్రెస్ పార్టీ. ఇందిరా గాంధీని ఆదర్శంగా తీసుకొని పేదలకు మేం సంక్షేమాన్ని అందిస్తున్నాం.

మా పథకాలపై చాలా మంది చాలారకాలుగా మాట్లాడుతున్నారు. భాజపా, బీఆర్ఎస్ పార్టీలను నేను ప్రశ్నిస్తున్నా.. ఏనాడైనా పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన మీకు వచ్చిందా? మీరిచ్చిన దొడ్డు బియ్యం ఏనాడైనా పేదలు వండుకొని తిన్నారా? మేం ఇచ్చిన సన్న బియ్యం బర్రెలకు, కోళ్లకు దాణాగా వాడారా? రేషన్‌లో సన్నబియ్యం ఇవ్వడంతోనే మార్కెట్‌లో బియ్యం రేట్లు తగ్గాయి. కాంగ్రెస్ వస్తే కరెంటు పోతుంది అన్నారు.. ఏనాడైనా పోయిందా?" అని సీఎం ప్రశ్నించారు.

**కాంగ్రెస్ హయాంలోనే రైతు రాజయ్యాడు..**

"వరి వేస్తే... ఉరి వేసుకున్నట్లే అని ఆనాడు కేసీఆర్ అన్నారు. ఆయన మాత్రం తన వందలాది ఎకరాల్లో వరి పండిస్తున్నారు. రూ.500 బోనస్ ఇచ్చి మరీ వడ్లు మేం కొంటున్నాం.

వివరాలు 2 లో..

# ఒక గంట సమయం ఇవ్వండి..

## నాకు ఆ ఫేవర్ చేయండి:

### యువతను కోరిన మోదీ



- యువతకు మోదీ పిలుపు.. జనగణనలో చురుగ్గా పాల్గొనండి
- "ఒక గంట, రెండు గంటల సమయం దేశానికి కేటాయించండి"
- కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ
- పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్
- జనగణన వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు
- 'దిమాగీ నక్సల్స్'ను గుర్తించి ఏకాకిని చేయాలని పిలుపు
- తయారీ, వ్యవసాయం, టెక్నాలజీ సహా 'సప్తధార' రోడ్‌మ్యాప్
- పార్లమెంట్, అసెంబ్లీల్లో మహిళలకు 33% రిజర్వేషన్‌కు సహకరించాలి
- స్వాతంత్ర్య వేడుకలకు ఖర్గే, రాహుల్ గాంధీ గైర్హాజరు

ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ యువత లక్ష్యంగా పలు కార్యక్రమాలను ప్రకటించారు. కోటి మంది యువతకు ఏఐ (ఝూ×) నైపుణ్యాలలో శిక్షణ ఇస్తామని, పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడమే.. ఉచిత కోచింగ్ కార్యక్రమ లక్ష్యమని చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యవత చురుగ్గా పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు. "నేను అందరినీ ఒక ఫేవర్ చేయాలని అడుగుతున్నాను. ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆ మాత్రం సమయం దేశాన్ని ఎలా బలోపేతం చేస్తుందా..?

పేజి 2లో ▶



మహిళా సాధికారతకు

# 'స్త్రీ శక్తి' బాట

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

- స్త్రీ శక్తి పథకానికి ఏడాది పూర్తి
- రాష్ట్రవ్యాప్తంగా 87 కోట్ల ఉచిత ప్రయాణాలు
- మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన సీఎం
- క్యాంప్ కార్యాలయంలో తేనీటి విందు, ముఖాముఖి
- మహిళల్లో పెరిగిన ఆర్థిక స్వాతంత్ర్యం, ఆత్మవిశ్వాసం

2లో

# అర్హులందరికీ

## రేషన్ కార్డులిస్తాం: మంత్రి ఉత్తమ్



- అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తాం: ఉత్తమ్
- రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల కొత్త రేషన్ కార్డులు
- ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచిత సన్నబియ్యం

సంగారెడ్డి: రాష్ట్రంలో అర్హులందరికీ రేషన్ కార్డులను మంజూరు చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డుల మంజూరు ఓ నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడారు.

పేజి 2లో ▶

# క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులు

## ప్రారంభించిన పవన్ కళ్యాణ్

- రాజమహేంద్రవరంలో సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకు ప్రారంభం
- వర్చువల్‌గా ఆరు క్లస్టర్ల బ్యాంకుల ఆవిష్కరణ
- 5,000 హస్తకళాకారుల కుటుంబాలకు లబ్ధి
- కళారూపాలపై క్యూఆర్ కోడ్ విధానం పరిశీలన
- కళాకారుల నుంచి బొమ్మలు కొనుగోలు చేసిన డిప్యూటీ సీఎం



రాజమహేంద్రవరం, ఆగస్టు 15 :
హస్తకళల పరిరక్షణే లక్ష్యంగా అటవీ శాఖ ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. ధవళేశ్వరంలో సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకుతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆరు ప్రధాన క్లస్టర్లలో ఏర్పాటైన బ్యాంకులను వర్చువల్‌గా ప్రారంభించారు.

పేజి 2లో

# ఆకట్టుకుంటున్న ప్రభుత్వ ప్రగతి శకటాలు



- విజయవాడ, గుంటూరులో శకటాల ప్రదర్శన
- రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతిబింబించేలా ఏర్పాట్లు
- ఈ నెల 17వ తేదీ వరకు సందర్శనకు అవకాశం
- వివరాలు వెల్లడించిన సమాచార శాఖ ఇన్‌చార్జ్ డైరెక్టర్

2లో

# రేవంత్‌వి అసత్యాలు..

## నిరుద్యోగులే గుణపాఠం చెబుతారు: హరీశ్‌రావు

సిద్దిపేట: సంగారెడ్డి సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. సీఎం తన ప్రసంగంలో సంగారెడ్డి జిల్లాలోని సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టు పనుల గురించి మాట్లాడలేదని విమర్శించారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వంలో సంగారెడ్డి జిల్లాకు ఏం చేశారో చెప్పాలన్నారు.



2లో

# ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే లక్ష్యం

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు

- అసెంబ్లీ ప్రాంగణంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం
- పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జెండా ఆవిష్కరణ



- అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న స్పీకర్
- విద్యార్థులకు చట్టసభల పనితీరుపై అవగాహన
- రాజధాని అమరావతి అభివృద్ధికి సమష్టి కృషి అవసరం

2లో

# హైకోర్టులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

- సీజే లీసా గిల్
- హైకోర్టు ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ
- అమరవీరుల ఆశయాల సాధనకు పిలుపు




- రాజ్యాంగ విలువల పరిరక్షణే లక్ష్యం
- పేదలకు సత్వర న్యాయం అందించడమే ప్రథమ ప్రాధాన్యం
- లోక్ అదాలత్‌ల ద్వారా 13.95 లక్షల కేసులు పరిష్కారం

2లో

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఆగస్ట్ 16, 2026

# సంపాదకీయం

## పర్యావరణ చట్టానికి తూట్లు

చట్టాలలో ప్రజాప్రయోజన చట్టాలకు ఒక విశిష్ట స్థానం ఉంది. వాటికి ఒక సామాజిక కోణం ఉంటుంది. అలాగే ఆ చట్టాన్ని ఉదారంగా నిర్వచించాల్సి వస్తుంది. అయితే ఆ ఉదారత ఆ చట్టం ఎవరి కోసం అయితే నిర్దేశించిందో వారికి అనుకూలంగా ఉండాలి కానీ, ఆ చట్టాన్నే నిర్వీర్యం చేసేటట్టు ఉండకూడదు. సుప్రీంకోర్టు జూలై 29న వనశక్తి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ఇచ్చిన తీర్పు ఒక ప్రజాప్రయోజనార్థ చట్టాన్ని ఆ చట్టం ఉద్దేశాలకు, మౌలిక స్వభావానికి భిన్నంగా నిర్వచించింది. ఆ చట్టం పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986.

పర్యావరణ పరిరక్షణ చట్టం కింద 1994లో పర్యావరణ ప్రభావ అంచనా ఉత్తర్వును విడుదల చేశారు. అందులోని షెడ్యూల్‌లో 'ఏ ప్రాజెక్టు కొత్తగా మొదలుపెట్టాలన్నా, ఉన్న ప్రాజెక్టును విస్తరించాలన్నా పర్యావరణ అనుమతి లేకుండా చేయడం కుదరదు' అని ఉంది. 2006లో తెచ్చిన కొత్త ఉత్తర్వులోనూ చాలా స్పష్టంగా-- ఏ ప్రాజెక్టు మొదలుపెట్టాలన్నా ముందస్తు పర్యావరణ అనుమతి తప్పనిసరి అని ఉంది. అంటే 1994లో అంతర్లీనంగా ఉన్నది, 2006 నాటికి ప్రస్ఫుటంగా ఉంది. అయితే ఈ చట్టాన్ని ఉల్లంఘించేవారిలో బలమైన పెట్టుబడిదారులు ఉన్నారు. వారు ఎటువంటి పర్యావరణ అనుమతి లేకుండా తమ ప్రాజెక్టులను నిర్మించడమేగాక, కొందరైతే నిర్మాణం పూర్తిచేసి ఆ పరిశ్రమలను నడిపేస్తున్నారు కూడా.

అలా అనుమతి లేకుండా నిర్మాణాలు చేసిన వారికి ఊరటగా కేంద్ర పర్యావరణ శాఖ 1994 నుంచి సడలింపు ఇస్తూ వచ్చింది. ఆ సడలింపు ప్రకారం, 'నిర్మాణం మొదలుపెట్టేశాక, లేదా పూర్తి చేసేశాక కూడా పర్యావరణ అనుమతి తీసుకోవచ్చు!'

# భాజపా, బీఆర్ఎస్

## ఒకే నాణేనికి బొమ్మా బొరుసు: సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

నేను రైతుబంధును బంద్ చేయలేదు. 37 నెలల్లో 70లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.36 వేల కోట్ల రైతుబంధు నిధులు వేశాం. రెండుసార్లు సీఎం అయిన కేసీఆర్ రైతు రుణమాఫీ చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రైతు రుణమాఫీ చేశాం. అప్పులు లేని రైతులు తెలంగాణలో ఉన్నారని కేంద్ర ప్రభుత్వమే చెప్పింది. 32 నెలల్లో వడ్లు కొని రూ.90 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. రైతులకు ఉచిత కరెంటు కోసం ఏడాదికి రూ.35 వేల కోట్లు చెల్లిస్తున్నాం. రైతుల కోసం ఇప్పటివరకు లక్షా 75వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ హయాంలో రైతు రాజు అయ్యాడు.

### మహిళలకు ఈసారి చిలకపచ్చ చీరలు

"మీ తమ్ముడు రేవంత్ రెడ్డిని ఆశీర్వదించడానికి మేం ఇచ్చిన పాలపిట్ట చీర కట్టుకొని మహిళలు వచ్చారు. ఈసారి మహిళలకు సారె కింద చిలకపచ్చ చీరలు పంపిణీ చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. ఉచిత బస్సు పథకానికి రూ.11 వేల కోట్లు ఆర్టీసీకి ఇచ్చాం. మా అక్కలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తుంటే ఆ ఛార్జీలు నేను కడుతున్నా"

### ఎవరి ప్రలోభాలకు గురికావొద్దు.. నిరుద్యోగులకు సీఎం సూచన

"గుడి, బడి లేని ఊరు ఉండొచ్చేమో గానీ.. ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు మాత్రం ఉండదు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే మహిళల రాజ్యం. మహిళలకు ఐదేళ్లు మంత్రి పదవి ఇవ్వని కేసీఆర్ ఇప్పుడు వారి గురించి మాట్లాడుతున్నారు. కేసీఆర్ కుటుంబం, బంధువులకు ఉద్యోగాలు ఇచ్చారు.. కానీ, మన పిల్లలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. ఆరు నెలలకు ఒకసారి నోటిఫికేషన్లు వస్తాయి. నిరుద్యోగులు చదువుకోవాలి. ఎవరి ప్రలోభాలకూ గురికావొద్దు. మీకు ఉద్యోగాలిచ్చే బాధ్యత మాది.. ఆదుకొనే బాధ్యత మాది. దుర్మార్గులు మీ వద్దకు వస్తారు.. మాయమాటలు చెప్తారు.. నమ్మకండి. విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్తున్నాం. సంక్షోభంలో ఉన్నా సంక్షేమం వైపు కొనసాగిస్తున్నాం. 12 ఏళ్ల భాజపా పాలన, పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల మా పాలన పోల్చి చూడండి" అని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# అర్హులందరికీ

## రేషన్ కార్డులిస్తాం: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

"ఈ రోజు చరిత్రలో పండుగలా గుర్తుండిపోతుంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల కొత్త కార్డులు ఇచ్చాం. గతంలో రేషన్‌లో దొడ్డు బియ్యం వచ్చేవి. ఆ బియ్యాన్ని 80 శాతం మంది తినేవారు కాదు. కానీ, కాంగ్రెస్ సర్కార్ వచ్చాక సన్నబియ్యానికి రూ.500 బోనస్ ఇచ్చి కొంటున్నాం. మనిషికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నాం. దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వడం లేదు. కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారి అర్హతలను పరిశీలించి కార్డులు ఇస్తాం" అని ఉత్తమ్ తెలిపారు.

స్మార్ట్ రేషన్ కార్డు అంటే కుటుంబానికి గౌరవం: మహేశ్‌కుమార్ గౌడ్

స్మార్ట్ రేషన్ కార్డు అంటే కుటుంబానికి గౌరవమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డు అంటే ఆహార భద్రత, ప్రభుత్వం ఇచ్చే ఒక గుర్తింపు అని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు ఇక్కడ అమలు చేస్తున్నామని, నియోజకవర్గానికి మూడు వేల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని చెప్పారు.

# రేవంత్‌వి అసత్యాలు..

## నిరుద్యోగులే గుణపాఠం చెబుతారు: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

జిల్లాలో ఒక్క కి.మీ రోడ్డైనా వేశారా? అని ప్రశ్నించారు. సిద్దిపేటలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

"బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి గతంలో అసెంబ్లీలో చెప్పారు. ఇవాళ బీఆర్ఎస్ రేషన్ కార్డులు ఇవ్వలేదని అవాస్తవాలు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం 16వేల ఉద్యోగాలు ఇచ్చిందని అసెంబ్లీలో చెప్పారు. సంగారెడ్డి సభలో 70వేల ఉద్యోగాలు ఇచ్చామని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మోసగించారు. అసత్యాలు చెబుతున్న ముఖ్యమంత్రికి నిరుద్యోగులే గుణపాఠం చెబుతారు. రెండేళ్ల నుంచి బకాయిలు ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఎప్పుడు ఇస్తారు?" అని నిలదీశారు.

# హైకోర్టులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

మొదటిపేజీ తరువాయి



**అమరావతి, ఆగస్టు 15 :**
ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నవభారత నిర్మాణంలో ప్రతి పౌరుడూ బాధ్యతగా భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

### పారదర్శక న్యాయం

సామాన్యులకు తక్కువ ఖర్చుతో వేగవంతమైన న్యాయం అందించడమే తమ లక్ష్యమని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ ఏడాది నిర్వహించిన 4 లోక్ అదాలత్‌ల ద్వారా 13,95,017 కేసులను సామరస్యంగా పరిష్కరించామని వివరించారు. రాజ్యాంగ విలువల పరిరక్షణకు న్యాయమూర్తులు, న్యాయవాదులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

### హాజరైన ప్రముఖులు

ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, చల్లా ధనుంజయ్, ద్వారకానాథ్ రెడ్డి, ప్రభునాథ్ వాసిరెడ్డి, న్యాయమూర్తులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగస్టు 15 :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ మహనీయుల అపార త్యాగాలతోనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడమే వారికిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

### చట్టసభల పనితీరుపై అవగాహన

ప్రజాస్వామ్యంలో ప్రజలకు, విద్యార్థులకు చట్టసభల పనితీరుపై పూర్తి అవగాహన ఉండాలని స్పీకర్ తెలిపారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో విద్యార్థులు ప్రత్యక్షంగా వీక్షించేందుకు ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశామని వివరించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం క్వార్టర్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరలోనే కేటాయింపులు పూర్తి చేస్తామని చెప్పారు.

### హాజరైన ప్రముఖులు

ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణరాజు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకటరావు, సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకుంటున్న ప్రభుత్వ ప్రగతి శకటాలు

మొదటిపేజీ తరువాయి




**విజయవాడ, ఆగస్టు 15 :**
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతిబింబిస్తూ రూపొందించిన అలంకృత శకటాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని సమాచార పౌర సంబంధాల శాఖ ఇన్‌చార్జ్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు తెలిపారు. రాజధాని అమరావతి నేలపాడు పరేడ్ మైదానంలో వేడుకల అనంతరం విజయవాడ, గుంటూరుతో పాటు సీఆర్‌డీఏ పరిధిలో ప్రజల సందర్శనార్థం ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు.

### ప్రధాన కేంద్రాల్లో ప్రదర్శన

విజయవాడ ఎంజీ రోడ్డులోని అంబేద్కర్ స్మృతివనం వద్ద 14 శాఖల శకటాలు, కనకదుర్గ గుడి రథం సెంటర్ వద్ద రెండు శకటాలు, గుంటూరు నగరంలో మూడు శకటాలు, సీఆర్‌డీఏ గ్రామాల్లో పలు శాఖల శకటాలను ఉంచారు.

### 17 వరకు అందుబాటులో

రాష్ట్ర ప్రగతిని వివరించే ఈ శకటాల ప్రదర్శన శనివారం నుంచి ఈ నెల 17వ తేదీ సోమవారం వరకు ప్రజల సందర్శనార్థం అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు.

# ఒక గంట సమయం ఇవ్వండి..

మొదటిపేజీ తరువాయి

అని యువత ఆలోచిస్తూ ఉండొచ్చు. వారి భాగస్వామ్యంతో ప్రతి ఇంట్లో జనాభా గణనకు ఒక అనుకూల వాతావరణం ఏర్పడేందుకు అవకాశం ఉంటుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో ప్రజలు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి. దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం" అని మోదీ పేర్కొన్నారు.

### ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసిన ప్రధాని మోదీ

అలాగే 'దిమాగీ నక్సల్స్' గురించి మాట్లాడుతూ.. వారిని దేశానికి కొత్త శత్రువులుగా అభివర్ణించారు. "సంవత్సరాలుగా మావోయిస్టు భావజాలం ఉన్న వ్యక్తులు దేశంలో బలంగా పాతుకుపోయారు. అడవుల్లోని సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించి, ఆ సంక్షోభం నుంచి దేశాన్ని విముక్తి చేయడంలో ప్రభుత్వం విజయం సాధించింది. సాయుధ నక్సల్స్ కనుమరుగైనా.. 'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారు. వారు ఒక అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలి" అని సూచించారు.

తయారీ, వ్యవసాయం, సాంకేతికత, మౌలిక సదుపాయాలు, రక్షణ రంగం, గ్రీన్ అండ్ బ్లూ ఎకానమీ, ఇండియాస్ సాఫ్ట్ పవర్ కోసం 'సప్తధార' రోడ్‌మ్యాప్‌ను మోదీ ప్రకటించారు (×అవజూవఅవఅషవ ఖుఎ).

### మహిళా బిల్లు ప్రస్తావన..

మహిళా కోటా బిల్లుపై ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో.. తన ప్రసంగంలో దాని ప్రస్తావన తీసుకువచ్చారు. ప్రతిపక్షాలు విభేదాలను పక్కనపెట్టి.. పార్లమెంట్, శాసనసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించేందుకు సహకరించాలని కోరారు.

### హాజరు కానీ ఖర్గే, రాహుల్ గాంధీ..

స్వాతంత్ర్య వేడుకల్లో ఈసారి కూడా లోక్‌సభ, రాజ్యసభల్లో విపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే హాజరుకాలేదు. సీటింగ్, ఇతర ప్రొటోకాల్స్ వారి పదవులకు అనుగుణంగా ఉండటం లేదని కాంగ్రెస్ గతంలో ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వారు వరుసగా రెండోసారి గైర్హాజరయ్యారు.

# స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం



### రైతులకు ప్రోత్సాహం

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు రూ.20 వేల సాయం అందిస్తున్నామని తెలిపారు. ఉద్యానవన పంటలకు మద్దతు ధర ఇచ్చి ఆదుకున్నామని, రూ.లక్ష కోట్లతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తున్నామని చెప్పారు. ఆక్వా సాగును ప్రోత్సహించేందుకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నామని తెలిపారు.

### సాగునీటి ప్రాజెక్టుల వేగం

రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పనులు 89 శాతం పూర్తయ్యాయని, వచ్చే పుష్కరాల నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని వివరించారు. వెలిగొండ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులను వేగవంతం చేశామని చెప్పారు.

### మౌలిక వసతుల విస్తరణ

రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, రూ.64 వేల కోట్ల రైల్వే, రూ.38 వేల కోట్ల హైవే పనులు జరుగుతున్నాయని తెలిపారు. అమరావతిని కాలుష్య రహిత, గ్రీన్ సిటీగా నిర్మిస్తున్నామని, రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.

### పాలనా సంస్కరణలు

పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు మార్కాపురం, పోలవరం నూతన జిల్లాలను ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తూ ప్రజలకు మేలు చేకూర్చామని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రూ.30,849 కోట్ల బకాయిలు విడుదల చేశామని చెప్పారు. మహిళా సాధికారతకు స్వయం బ్రాండ్ ద్వారా మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు.

### రక్షణ, పురస్కారాలు

రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వేడుకల్లో భాగంగా ఆకట్టుకున్న శాఖల శకటాల ప్రదర్శనను తిలకించి, విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి ఆయన మెడల్స్ అందజేశారు.

# మహిళా సాధికారతకు 'స్త్రీ శక్తి' బాట

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగస్టు 15 :**
స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ప్రయాణ స్వేచ్ఛతో పాటు ఆర్థిక స్వాతంత్ర్యం, ఆత్మవిశ్వాసం రెట్టింపయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పథకం ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా రాజధాని అమరావతిలో మహిళలతో కలిసి ఆయన ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో వారికి తేనీటి విందు ఏర్పాటు చేసి వారి ఆదాయం, ఉపాధి, కుటుంబ పరిస్థితులపై ఆత్మీయంగా మాట్లాడారు.

### ఉచిత ప్రయాణాలతో ఆదా

ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 87 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగాయని, రోజుకు సగటున 24 లక్షల ప్రయాణాలు నమోదవుతున్నాయని సీఎం తెలిపారు. బస్సు చార్జీల రూపంలో మిగులుతున్న డబ్బును మహిళలు తమ కుటుంబ అవసరాలకు, వ్యాపార పెట్టుబడులకు వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు.

### మహిళా వ్యాపారులకు అండ

ఉచిత బస్సు ప్రయాణం వల్ల మత్స్యకార, చేనేత, చిన్న తరహా వ్యాపారాలు చేసే మహిళలకు నెలకు వేల రూపాయలు ఆదా అవుతున్నాయని లబ్ధిదారులు తెలిపారు. పొదుపు చేసుకున్న మొత్తాన్ని పెట్టుబడిగా మలుచుకుని తాము సంపాదిస్తూ మరికొందరికి ఉపాధి చూపిస్తున్నామని సీఎంతో పంచుకున్నారు.

### విద్యార్థినులకు వరం

ఈ పథకం చదువుకునే విద్యార్థినులకు ఎంతో ఉపయోగపడుతోందని, కుటుంబ ఖర్చులు తగ్గాయని పలువురు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ముఖ్యమంత్రి వారికి సూచించారు.

### లక్ష్యాల సాధన దిశగా

రాబోయే పదేళ్లలో వ్యాపారాలు, ఏఐ, సాఫ్ట్‌వేర్ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలన్న మహిళల ఆకాంక్షలను సీఎం అభినందించారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే కుటుంబం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని, ప్రతి ఒక్కరూ 'అను నేను' సంకల్పంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులు

## ప్రారంభించిన పవన్ కళ్యాణ్

మొదటిపేజీ తరువాయి

### ముడిసరుకు సమస్యకు పరిష్కారం



ఈ బ్యాంకుల ద్వారా రాష్ట్రంలోని 5,000 హస్తకళాకారుల కుటుంబాలకు కలప కొరత తీరనుంది. కొండపల్లి, ఏటికొప్పాక, బొబ్బిలి వీణల తయారీదారుల కోసం కలపను అందుబాటులో ఉంచామని, వచ్చే ఐదేళ్లకు సరిపడా నిల్వలు సమకూరుస్తామని అధికారులు తెలిపారు.

### క్యూఆర్ కోడ్ పరిశీలన

కలప దుంగలు, కళాకృతులపై ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను పవన్ కళ్యాణ్ స్కాన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. కళాకారులతో మాట్లాడి తయారీ విధానం, సమస్యలను అడిగి తెలుసుకుని పలు కళాకృతులను కొనుగోలు చేశారు.

### హాజరైన ప్రముఖులు

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సోము వీర్రాజు, బత్తుల బలరామకృష్ణ, ఆదిరెడ్డి శ్రీనివాస్, ఉన్నతాధికారులు కాంతిలాల్ దండే, పి.వి. చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఆగస్ట్ 16, 2026

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు:

## ▶జాతీయ జెండా ఆవిష్కరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం

**కరీంనగర్ ఆగస్టు 15 జన తెలంగాణ**

కరీంనగర్ బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజు పంద్రాగస్టు స్వాతంత్ర్య వేడుకలను కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి గీతాలు, 'భారత్ మాతా కీ జై' నినాదాలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ.. ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభ్యున్నతి కోసం, భవిష్యత్తు తరాల ఉజ్వల భవిష్యత్తు కోసం ఐక్యంగా ఉండి ముందుకు కొనసాగాలని తెలిపారు. . 'వికసిత్ భారత్' లక్ష్యంగా దేశం ముందుకెళ్తోందని, ఈ ప్రయాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ జి. రమేష్, మాజీ ఎమ్మెల్యే శోభక్క, మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు , 50వ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, మీడియా సెల్ కన్వీనర్ లోకేశ్, ఉప్పర పల్లి శ్రీనివాస్ , కార్పొరేటర్లు,



బిజెపి రాష్ట్ర ,జిల్లా నాయకులు కార్యకర్తలు ,వివిధ మోర్చా బాధ్యులు, మండల, నగర జోన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

### 39వ డివిజన్లో జాతీయ జెండా ఎగరవేసిన కార్పొరేటర్ మాసం గణేష్

39వ డివిజన్ గాంధీ చౌరస్తాలో జెండా ఆవిష్కరించిన కార్పొరేటర్ మాసం గణేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. డివిజన్లో మొట్టమొదటిసారిగా జెండా ఎగరవేయడం తనకు జీవితంలో మరపురాని అనుభూతినిచ్చిందని కార్పొరేటర్ మాసం గణేష్ తెలిపారు.

దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ఐక్యత మరియు సమగ్రత కోసం అందరూ ఐకమత్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

### అశోక్ నగర్ లో స్వాతంత్ర వేడుకలు , బి ఎల్ వో లకు సన్మానం..

కరీంనగర్ పట్టణం అశోక్ నగర్ ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ గొట్టే ముక్కుల ఉమారాణి వెంకటరమణ ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. ఇటీవల ఎస్ఐఆర్ విధులను అత్యంత సక్రమంగా నిర్వహించి, ఆ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన బూత్ లెవెల్ ఆఫీసర్లను ఈ వేదికపై ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు మహిళలు పెద్దఎత్తున హాజరయ్యారు. బిజెపి నేత తోట సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కరీంనగర్ పట్టణం 7 వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీ లో కాంటెస్టెడ్ కార్పొరేటర్ , స్థానిక బిజెపి నేత తోట సాగర్ కార్యాలయంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీ ఇండోర్ స్టేడియంలో చేపట్టిన వన మహోత్సవం ప్రోగ్రామ్స్ సందర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మున్సిపల్ అడిషనల్ కమీషనర్ తో బీజేపీ నాయకులు తోట సాగర్ , కాలనీ పెద్దలు, బీజేపీ నాయకులు కలిసి మొక్కలు నాటారు.

# రాష్ట్ర ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

**హైదరాబాద్ ఆగస్టు 15 జన తెలంగాణ**

భారత స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయులు, జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, నవభారత నిర్మాణానికి పునాదులు వేసిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు ఘన నివాళి.

పేదవాడికి ఆకలి నుంచి విముక్తి... రైతుకు అప్పుల నుంచి విముక్తి... మహిళకు ఆర్థిక స్వేచ్ఛ... యువతకు ఉపాధి... బలహీన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే స్వాతంత్ర్యానికి నిజమైన అర్థం. అని వెల్లడించారు

మహాత్మాగాంధీ, స్వాతంత్ర్య సమరయోధులు చూపిన మార్గం... స్వాతంత్ర్యం తర్వాత వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, విజ్ఞానం, సాంకేతిక రంగాలకు వేసిన పునాదుల స్ఫూర్తితో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన. అని సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం ప్రధాన లక్ష్యాలుగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందనీ పేర్కొన్నారు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టి 32 నెలలు పూర్తయిందన్నారు లదెబ్బతిన్న వ్యవస్థలను గాడిలో పెట్టిన మా ప్రభుత్వం సంక్షేమాన్ని విస్తరించింది. అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశించిందన్నారు తెలంగాణ భవిష్యత్తుకు అవసరమైన విధానాలు, చట్టాలు, భారీ ప్రాజెక్టులు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలకు బలమైన పునాదులు వేసిందనీ రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపించే కార్యక్రమాలు తలపెట్టిందన్నారు తెలంగాణ పునర్నిర్మాణానికి కొత్త బాటలు వేసింది. అన్ని రంగాల అభివృద్ధి... అన్ని వర్గాల సంక్షేమం... భవిష్యత్తు తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసే సరికొత్త ప్రజాపాలన ముద్ర. తెలంగాణ ఆర్థిక ప్రగతి 32 నెలల ప్రజాపాలన ఫలితాలు రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు 2025-26లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.4,18,931. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం దాదాపు 91 శాతం అధికం. రైతు బాగుంటేనే మనం బాగుంటామని ప్రభుత్వం భావిస్తోంది.. రైతులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం.. అన్నారు రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీ. 25 లక్షల కుటుంబాలకు రుణభారం నుంచి విముక్తి. చేశామని మన రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. వరి సాగు విస్తీర్ణం, ఉత్పత్తిలో పంజాబ్‌ను అధిగమించి దేశంలో నంబర్--1గా నిలిచారు. యాసంగిలో 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి కొత్త రికార్డు సృష్టించాం.. అని తెలిపారు రైతు భరోసా కింద రూ.36 వేల కోట్ల పెట్టుబడి సాయం. 9 రోజుల్లో 9 వేల కోట్లు. అని సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి అండగా నిలబడ్డాం.. అని 32 నెలల్లో వ్యవసాయం, రైతు సంక్షేమానికి రూ.1.70 లక్షల కోట్లు. కృష్ణా, గోదావరి జలాల్లో న్యాయమైన వాటాలో రాజీ పడేది లేదన్నారు

చివరి బొట్టు వరకు సాధిస్తాం.. తుమ్మిడి హట్టి నుంచి పాలమూరు వరకు పెండింగ్ ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తాం.. వ్యవసాయం దండుగ అనే పరిస్థితి నుంచి వ్యవసాయాన్ని పండుగ చేసి రైతుల కళ్లల్లో ఆనందాన్ని చూసేలా పనిచేస్తున్ఆనం.. అని తెలిపారు

లమహిళా సాధికారతలో తెలంగాణ దేశానికే చిరునామా. కోటీ మంది మహిళలకు కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం..మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం. 335 కోట్ల జీరో టికెట్లు. 34 లక్షల మంది మహిళలు ప్రతి రోజు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేస్తున్నారనీ అన్నారు మహిళలకు దాదాపు రూ.11 వేల కోట్ల మేర ఆదా. అని గృహజ్యోతి కింద 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు. 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్. 1.68 లక్షల మందికి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ ద్వారా 4,709 కోట్లు అందించాం. అని చెప్పారు మహిళా సంఘాలకు రూ.60,487 కోట్ల రుణాలు. రూ.1,900 కోట్ల వడ్డీ రాయితీ. అని స్వయం సహాయ మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు అమ్ముకోవడానికి శిల్పారామం వద్ద స్టాల్స్ ఏర్పాటు చేశాం.. యూనిఫాంలు, చీరల తయారీ నుంచి పెట్రోలు బంకులు, ఆర్టీసీ బస్సుల యాజమాన్యం వరకు మహిళా సంఘాల వ్యాపార విస్తరణ. అని వెల్లడించారు తెలంగాణ మహిళలు దేశంలోనే పారిశ్రామిక వేత్తలు గా మారాలన్నది మా ప్రభుత్వం ఆకాంక్ష.. అని అన్ని రంగాల్లో వ్యాపారవేత్తలుగా ఎదుగుతున్న మహిళలకు ప్రత్యేక అభినందనలు. ఆహార భద్రత -- ఇందిరమ్మ ఇండ్లు అని తెలిపారు

ఎన్నో యేళ్లు రేషన్ కార్డుల కోసం ఎదురు చూశారు..



మేం 15 లక్షలకుపైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశాం.. అని 3.38 కోట్ల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార భద్రత. రాష్ట్రవ్యాప్తంగా ఈ రోజు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభిస్తున్నాం. అని వెల్లడించారు కొత్త సాంకేతికతతో రేషన్ పంపిణీలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచుతున్నాం.

రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ పథకం అమలు చేశాం. ఇది దేశానికి కొత్త నమూనా. అని ఇదో విప్లవాత్మక పథకం.. ఇందిరమ్మ ఇళ్లు అంటే పేదల ఆత్మగౌరవ ఆనవాళ్లు .. మాకు సొంత ఇళ్లు ఉందని చెప్పుకునే భరోసా ప్రజా ప్రభుత్వం కల్పిస్తోందన్నారు

పేదల ఆత్మగౌరవం నిలబెట్టేలా ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నాం.. తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు. ఒక్కో ఇంటికి రూ.5 లక్షల సహాయం అందిస్తున్నాం.. అని పేర్కొన్నారు గిరిజనులు, చంచులు, వెనుకబడిన కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం. 2.50 లక్షల ఇళ్లను రెండో విడతలో ఇస్తున్నాం.. అని హైదరాబాద్‌లో క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇండ్ల టవర్లను నిర్మిస్తున్నాం. అని రాష్ట్రంలో వృద్ధులు, వితంతులు, వికలాంగులు, చేనేత కార్మికులు 43 లక్షల మంది పింఛన్లు ఇస్తున్నాం.. కొత్తగా 2.25 లక్షల మందికి పింఛన్లు ఇవ్వబోతున్నాం. అని తెలిపారు అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా బాధితులకు కొత్త గా పింఛన్లు మంజూరు చేస్తాం.. వితంతువులు, ఒంటరి మహిళలందరికి పింఛన్లు ఇస్తాం.. అని తెలిపారు సామాజిక న్యాయానికి ప్రజా ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుంది.. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించాం.. అని పేర్కొన్నారు దేశంలో ఎస్సీ ఉపకులాల వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ.. అని బ్రిటిష్ హయాంలో కులగణన జరిగింది. తర్వాత 100 యేళ్లలో ఎవరూ కులగణన చేయలేదు.. తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా కులగణన చేసి కేంద్రానికి ఆదర్శంగా నిలబడిందన్నారు దేశంలోనే ఈ విషయంలో తెలంగాణ గర్వంగా నిలబడింది.. కేంద్ర ప్రభుత్వం కూడా జనగణనలో కులగణన చేయాలని భావించడం వెనుక తెలంగాణ ఉంది.. బీసీలకు రాజకీయాలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించి కేంద్రానికి పంపించాం.. అన్ని వర్గాలకు న్యాయమైన అవకాశాలు కల్పించడానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది.. 12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల సవరణ. కోటి 11 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం. గిగ్ కార్మికులకు చట్టబద్ధ గుర్తింపు, సంక్షేమ బోర్డు, సామాజిక భద్రతకు ప్రత్యేక చట్టం. వృద్ధ తల్లిదండ్రులు నిరాదరణకు గురవకుండా సంరక్షించే ప్రత్యేక చట్టం. విద్యఅని తెలిపారు. పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు సంస్కరణలు. కేంద్ర ప్రభుత్వం పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్లో తెలంగాణ 28వ స్థానం నుంచి 18వ స్థానానికి పురోగతి. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్. 105 స్కూళ్ల మంజూరు. ఇప్పటికే 84 స్కూల్స్ కు అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభించుకున్నాం.. అన్నారు ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతున్నాం..ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు. అని ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు 22 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం, పాలు, పోషకాహారం. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలు 212 శాతం పెంపు. అని బడుగు బలహీన మైనార్టీ దళిత పిల్లలు ఆత్మగౌరవంతో బతకడానికి ఈ ప్రయత్నం చేస్తున్నాం. అని 11 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట ఇవ్వడం ద్వారా వారికి అండగా నిలుస్తున్నాం..విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్. యాజమాన్యాలతో సంబంధం లేకుండా ప్రతి విద్యా సంవత్సరం నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ. చేస్తున్నాడని ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ ప్రజల గుండె చప్పుడు అని ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రూ.1,000 కోట్ల కేటాయింపు.సర్టిఫికెట్ ఉంటే సరిపోతు.. దానితో పాటు సాంకేతిక నైపుణ్యం ఉంటేనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తున్నాయన్నారు తొలి రెండేండ్లలోనే 72 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పూర్తి చేశాం..నోటిఫికేషన్ ఇచ్చి ఆగిపోవడం పరీక్షలు నిర్వహించి నియామక పత్రాలు ఇచ్చేంత వరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసింది..టీజీపీఎస్సీ ని ప్రక్షాళన చేసి పారదర్శకంగా పునరుద్ధరించాం.. అని తెలిపారు టీజీపీఎస్సీ ద్వారా 456 పోస్టులు, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 7,437 పోస్టుల నియామకానికి నోటిఫికేషన్లుఇచ్చాం.. అని పోటీ పరీక్షలు నిరుద్యోగులు సిద్ధం కావాలి.. ఇతర వ్యాపకాల్లోకి పోవద్దు.. యువతతో విద్యతో పాటు నైపుణ్యం, ఉద్యోగం కల్పించడం కోసం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. అని పేర్కొన్నారు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో 1,190 మంది శిక్షణ. 838 మందికి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధించారు..జాబ్ మేళాలో 5700 మంది ఉద్యోగాలు సాధించారన్నారు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా 65 ఐటీఐల ఆధునీకరించాం. అని త్వరలో 57 పాలిటెక్నిక్ కాలేజీలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా చేస్తున్నాం. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం కోసం ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.. అని తెలిపారు యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, గచ్చిబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ ను ఏర్పాటు చేశాం.. అని మట్టి మాణిక్యాలను వెలికి తీయడానికి సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించాం.. అని త్వరలో ఖేలో ఇండియా 2026 ను నిర్వహించబోతున్నాం..ఉద్యోగాలు సాధించిన యువత, తెలంగాణకు పతకాలు తెస్తున్న క్రీడాకారులు, కోచ్‌లకు ప్రత్యేక అభినందనలు. తెలిపారు వైద్యం మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అంశం..రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం.. అని చెప్పారు ప్రభుత్వ వైద్యరంగాన్ని బలోపేతం చేయడానికి మా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది.. గోషామహల్‌లో రూ.2,700 కోట్లతో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం. అని వరంగల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో మూడు టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను సిద్ధం చేస్తున్నాం.. త్వరలో సనత్ నగర్ టిమ్స్ ను ప్రారంభించుకోబోతున్నాం.. అని పేర్కొన్నారు 'మ్మిది కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశాం..మరో 8 మెడికల్ కాలేజీల నిర్మాణం చేస్తున్నాం..నిమ్స్ లో 2,000 కిడ్నీ మార్పిడి సర్జరీలు నిర్వహించారు.. ఇందులో 1900 మంది రోగులకు ఆరోగ్య శ్రీ, సీఎంఆర్ ఎఫ్ ద్వారా సాయం అందించాం.. అని ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 5 లక్షల18 వేల మందికి రూ.2,526 కోట్ల సాయం. అని తల్లిదండ్రులను పట్టిపీడిస్తున్న సమస్య డ్రగ్స్, అహార కల్తీ కల్తీ ఆహారం వల్ల ఆరోగ్యం దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందన్నారు డ్రగ్స్ ముప్పు, ఆహార కల్తీని ఎదుర్కొనేందుకు కొత్తగా టీజీ సేఫ్ ఏర్పాటు చేశాం.. డ్రగ్స్, ఆహార కల్తీ ఏ మాత్రం జరిగినా ప్రభుత్వం చూస్తు ఉర్కోదు.. కఠినంగా వ్యవహరిస్తాం.. ఆహార కల్తీ నియంత్రణ, డ్రగ్స్ నియంత్రణను ఒకే వ్యవస్థ కిందకు తీసుకువచ్చి ప్రత్యేక లీగల్, ల్యాబొరేటరీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు. విస్తృత తనిఖీలు, దాడులు నిర్వహిస్తారన్నారు తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.. అని తెలిపారుపట్టణాల్లో ట్రాఫిక్ రద్దీ క్రమబద్ధీకరించి.. హైవేలు, ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదాలు తగ్గించేందుకు కొత్తగా టీజీ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో. ఏర్పాటు చేశామని ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం పక్కదారి పట్టకుండా, పన్నులు--రుసుముల ఎగవేతను అరికట్టేందుకు విజిలెన్స్, పౌరసరఫరాల శాఖల్లో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల ఏర్పాటు. చేశామని సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక పోలీసింగ్. షీ టీమ్స్, భరోసా కేంద్రాలు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లు. భరోసా ప్రాజెక్టు ద్వారా బాలల అనుకూల న్యాయస్థానాల ఏర్పాటులో తెలంగాణ దేశంలో తొలి అడుగు. శాంతిభద్రతలను కాపాడుతున్న పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబాలకు ప్రత్యేక కృతజ్ఞతలు. తెలిపారు ప్రజా ప్రభుత్వం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రతినెలా ఫస్ట్ తారీఖున ప్రభుత్వ ఉద్యోగాలకు జీతాలు ఇస్తున్నాం.. ప్రజలకు చేరవేస్తున్న ఉద్యోగులు, అధికారులకు ప్రత్యేక అభినందనలు. తెలిపారు

# డీజీపీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్, ఆగస్ట్ 15: జన తెలంగాణ**



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని లక్డీకాపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా షానవాజ్ ఖాసిం, ఐజీ -మల్టీ జోన్- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐజీ రమణ కుమార్, జె. అన్యోన్య, ఏఐజి (అడ్మిన్), ఎస్పీ (లీగల్) సతీష్, సి ఎస్ ఓ యోగేశ్వర్ రావు తో పాటు పలువురు పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మింట్ కాంపౌండ్‌లో ఘనంగా టీజీఎస్పీడీసీఎల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్ ఆగస్టు 15 జన తెలంగాణ**

దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని మింట్ కాంపౌండ్‌లో గల టీజీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, విద్యుత్ వినియోగదారులకు, టీజీఎస్పీడీసీఎల్ ఉద్యోగులు, ఇంజినీర్లు, కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నాణ్యమైన విద్యుత్ సేవలను అందించడంలో టీజీఎస్పీడీసీఎల్ ఉద్యోగులు చూపుతున్న అంకితభావం, కృషిని సీఎండీ అభినందించారు. సంస్థకు మరింత గుర్తింపు, మంచి పేరు తీసుకురావడానికి ఇదే ఉత్సాహం, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. వినియోగదారులకు విశ్వసనీయమైన, నాణ్యమైన మరియు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ గోల్కొండ కోటలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అధికారిక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. టీజీఎస్పీడీసీఎల్ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) డా. ఎన్. నర్సింహులు, డైరెక్టర్ (ఫైనాన్స్) చక్రపాణి, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) వి. శివాజీ, డైరెక్టర్ (హెచ్‌ఆర్ ఠ ఫైనాన్స్) కృష్ణారెడ్డి, మెద్చల్--మల్కాజిగిరి చీఫ్ ఇంజనీర్, హెచ్‌ఆర్ విభాగం అధిపతి బిక్షపతి, కార్పొరేట్ కార్యాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

# 'వందేమాతరం ఆలాపన'.. సోనియాపై భాజపా విమర్శలు.. ఖండించిన కాంగ్రెస్



వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించడంపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ (Sonia Gandhi) అభ్యంతరం వ్యక్తం చేశారంటూ భాజపా ఆరోపించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏఐసీసీ (ూాజజ) ప్రధాన కార్యాలయంలో ఈ ఘటన చోటుచేసుకుందని భాజపా అధికార ప్రతినిధి గోపాల్ కృష్ణ అగర్వాల్ (Gopal Krishna Agarwal) పేర్కొన్నారు.

కాంగ్రెస్ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను అగర్వాల్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. "వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో సోనియా గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. వందేమాతరం కేవలం గేయం మాత్రమే కాదు. స్వాతంత్ర్య పోరాటం, జాతీయ చైతన్యం, దేశభక్తికి ప్రతీక. కాంగ్రెస్ వైఖరి అత్యవసర పరిస్థితి నాటి ధోరణిని గుర్తు చేస్తోంది" అని విమర్శలు గుప్పించారు. మరోవైపు భాజపా అధికార ప్రతినిధి ఆర్పీ సింగ్.. సోనియా గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో ఆమె ఆగ్రహం వ్యక్తం చేసి, పార్టీ కార్యకర్తలను ఆపాలని కోరారని మండిపడ్డారు.

### ఖండించిన కాంగ్రెస్...

అయితే కాంగ్రెస్ ఈ ఆరోపణలను ఖండించింది. వందేమాతరం పూర్తి గేయాన్ని ఆపే ప్రయత్నం జరగలేదని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ (Jairam Ramesh) స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చాలాసేపు నిల్చొని ఉండటంతో ఆయనకు కుర్చీ తీసుకురావాలని సోనియా గాంధీ సైగ చేశారని వివరించారు. దీనిని భాజపా(దీజీూ) రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. వందేమాతరం ఆలాపనపై కాంగ్రెస్‌కు స్పష్టమైన విధానం ఉందని ఆయన తెలిపారు.

# కొత్త గనులతో సింగరేణికి నూతన జవసత్వాలు

**▶పోటీ మార్కెట్లో నిలబడడానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలి తెలంగాణ ఇంధన అవసరాలు తీర్చడానికి ప్రాధాన్యం**

**▶వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి భవిష్యత్తుకు గట్టి పునాదులు**

**▶రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పురోగమిస్తున్న సింగరేణి**

**▶80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సెంట్రల్ ఫంక్షన్ లో సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సందేశం**

హైదరాబాద్ ఆగస్టు 15, జన తెలంగాణ



సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వ చొరవ, సహకారంతో రెండు కొత్త బ్లాకులు లభించాయని, రానున్న రోజుల్లో మరికొన్ని గనుల సాధనతో నూతన జవసత్వాలు సంతరించుకొని రాష్ట్ర విద్యుత్ అవసరాలకు తగినంత బొగ్గును అందిస్తూ దేశ సేవకు పునరంకితం అవుతుందని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి అన్నారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సెంట్రల్ ఫంక్షన్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తర్వాత తన సందేశం ఇచ్చారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తాడిచర్ల -2 బ్లాకు కు మైనింగ్ లీజు లభించిందని, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కృషితో దక్కిన ఈ బ్లాక్ వల్ల సుమారు 340 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసే అవకాశం లభించిందని, తద్వారా 40 సంవత్సరాల పాటు అక్కడ మైనింగ్ చేయడానికి అవకాశం కలిగిందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మణుగూరు ఏరియాకు ఉజ్వల భవిష్యత్‌ను అందించే పీకే ఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణి సంస్థ వేలంలో దక్కించుకుందని వివరించారు. దీనివల్ల 120 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలను తవ్వి తీసే గొప్ప అవకాశం కలిగిందని, ఇది మణుగూరు తో పాటు కొత్తగూడెం రీజియన్ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు.సింగరేణి సంస్థ అభివృద్ధికి నిరంతరాయంగా సమీక్షలు నిర్వహిస్తూ సంస్థ ఉన్నతికి, విస్తరణకు సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు సింగరేణి యాజమాన్యం తరఫున ఆయన తన ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశిస్తుందని, కర్ణాటక రాష్ట్రంలోని దేవ దుర్గ ప్రాంతంలో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు లైసెన్సు సాధించామని, త్వరలో అన్వేషణ పనులు ప్రారంభిస్తామన్నారు. సింగరేణి సంస్థలోని ఓపెన్ కాస్ట్ గనుల్లో గల రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను వెలికి తీయడానికి కూడా సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. ఇందులో భాగంగానే కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన సింగరేణి జియో సైన్స్ లాబొరేటరీని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క ఇటీవలే ప్రారంభించారని, దీనివల్ల కీలక ఖనిజ రంగంలో అన్వేషణకు ఇది ఎంతో దోహదపడుతుందని వివరించారు.సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రయోజనాలు అత్యంత ముఖ్యమైనవి. ఇందులో భాగంగా తెలంగాణలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అధిక బొగ్గును సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ లో ఉత్పత్తి అవుతున్న బొగ్గును కూడా ఎస్టీపీపీకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇది సింగరేణి చరిత్రలో ఒక గొప్ప మైలురాయి అని పేర్కొన్నారు.సింగరేణి బొగ్గు గనుల్లో ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు అత్యాధునిక సాంకేతికతను అమలు పరుస్తామన్నారు. అలాగే తక్కువ ఖర్చుతో నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థ నిలబడాలంటే రక్షణతో పనిచేస్తూ ఉత్పత్తి, ఉత్పాదకత పెంచాలని, తద్వారా బొగ్గు ఉత్పత్తి ఖర్చు తగ్గుతుందని, ఇందుకోసం ఖర్చు నియంత్రణ చర్యలను చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.అత్యాధునిక మైనింగ్ పద్ధతులను అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తి సాధించే వీలు కలుగుతుందన్నారు. సింగరేణిలో భారీ యంత్రాలను, మానవ వనరులు కూడా పూర్తి పనిగంటలు వినియోగించినప్పుడే సంస్థకు మనుగడ ఉంటుందన్నారు. అదే సమయంలో డైవర్సిఫికేషన్‌లో గల అవకాశాలను అందిపుచ్చుకోవాలని, నవీన మైనింగ్ విధానాలను పాటించాలని పేర్కొన్నారు.కార్మిక సంక్షేమానికి సింగరేణి సంస్థ కట్టుబడి ఉందని, ఇప్పటికే వైద్య సేవలను మెరుగుపరచడం కోసం చర్యలు తీసుకున్నామని, రామగుండం ఏరియా ఆసుపత్రిలో అత్యవసర గుండె జబ్బుల సేవ కోసం క్యాథ్ ల్యాబ్ ను ఏర్పాటు చేశామని వివరించారు. సింగరేణి మరింత పటిష్టమైన జాతీయ స్థాయి మైనింగ్ సంస్థగా రూపుదిద్దేందుకు ప్రతీ ఒక్కరు సమష్టితత్వంతో పనిచేయాలన్నారు.అంతకుముందు సెంట్రల్ ఫంక్షన్ ప్రాంగణానికి చేరుకున్న సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతికి సంస్థ డైరెక్టర్లు, కార్మిక సంఘాల నాయకులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత ఎస్ అండ్ పి.సి, స్కౌట్స్ అండ్ గైడ్స్, కలర్ పార్టీ, వివిధ పాఠశాలల విద్యార్థినీవిద్యార్థులు నిర్వహించిన కవాతులో గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి సూర్య నారాయణ, డైరెక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్ మరియు ఫైనాన్స్) గౌతమ్ పోట్రు, ఐఏఎస్, డైరెక్టర్(ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు, గుర్తింపు, ప్రాతినిధ్య, అధికార సంఘాల నాయకులు వి.సీతారామయ్య, త్యాగరాజన్, పెద్ది నర్సింహులు, వివిధ విభాగాల జీఎంలు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల నుంచి ఎంపికైన ఉత్తమ కార్మికులను, అధికారులను సంస్థ సీఎండీ తో పాటు అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయి.

-కమ్యూనికేషన్ ఆఫీసర్, కార్పోరేట్ ఏరియా

# కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ల పంపిణీపై హర్షం

**▶కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ల పంపిణీపై హర్షం వ్యక్తం చేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

హైదరాబాద్, ఆగస్టు 15: జన తెలంగాణ

తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు, కొత్త సామాజిక భద్రతా పెన్షన్లపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.పేదలు, నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన వర్గాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలను మరింత పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు.ఆగస్టు 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1.05 కోట్ల కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు.119 అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఏకకాలంలో పంపిణీ చేపట్టడం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆహార భద్రత మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించడం వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందని, అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కోడ్‌తో కూడిన స్మార్ట్ కార్డులు ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా రూపొందించడం మంచి నిర్ణయమని పేర్కొన్నారు.అదేవిధంగా అర్హులైన కొత్త లబ్ధిదారులకు సామాజిక భద్రతా పెన్షన్లు అందించడం పేదల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన అన్నారు."పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయ నినాదం కాదు.. అది ప్రజా ప్రభుత్వ బాధ్యత" అని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న అనేక సంక్షేమ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.రేషన్ కార్డులు, పెన్షన్లు మాత్రమే కాకుండా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ తెలంగాణలో "ఇందిరమ్మ రాజ్యం -- ప్రజా సంక్షేమ పాలన"లను బలోపేతం చేస్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.పేదల ముఖాల్లో చిరునవ్వు తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అర్హత ఉన్న ఒక్క కుటుంబం కూడా సంక్షేమ పథకాల నుంచి దూరం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు."స్వాతంత్ర్య దినోత్సవం రోజున లక్షలాది పేద కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు, కొత్త లబ్ధిదారులకు పెన్షన్లు అందించడం ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనం. ఇది తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుక." అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# విద్యార్థులు గొప్ప కలలు కనాలి.. వాటిని సాకారం చేసుకోవాలి

**▶కేటీఆర్**

హైదరాబాద్ ఆగస్టు 15 జన తెలంగాణ

**▶యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉంది**

**▶ఇంజనీర్లను, ఇంజనీరింగ్ విద్యార్థులను కించపరిచే సీఎం రేవంత్ వ్యాఖ్యలు సరికాదు**



ఘట్‌కేసర్‌లోని విజ్ఞాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీ ఫర్ విమెన్స్‌లో జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో దీ=ూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టాలు అందుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తాను కూడా గతంలో విజ్ఞాన్ కాలేజ్ విద్యార్థినేనని కేటీఆర్ గుర్తుచేసుకున్నారు. విద్యార్థి దశలో నేర్చుకున్న జ్ఞానం, ఎదురైన అనుభవాలు జీవితంలో ముందుకు సాగేందుకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. పట్టభద్రులైన విద్యార్థులు తమ జీవితంలో గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.ఇటీవల ఇంజనీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన కేటీఆర్, విద్యార్థులను, ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. "దేశానికి ప్రగతికి పనిచేసే ఇంజనీరింగ్ స్టూడెంట్స్‌ను క్రిమినల్ వేస్ట్ అన్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు.ఇంజనీర్లు దేశ నిర్మాణంలో పోషిస్తున్న పాత్రను వివరిస్తూ కేటీఆర్ చారిత్రక ఉదాహరణలను ప్రస్తావించారు. 1908లో హైదరాబాద్‌ను భారీ వరదలు ముంచెత్తిన సమయంలో నగరాన్ని కాపాడేందుకు పరిష్కారాలు సూచించిన మహనీయుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని గుర్తుచేశారు. ఇంజనీరింగ్ ప్రతిభ, సాంకేతిక పరిజ్ఞానం సమాజాన్ని, దేశాన్ని మార్చగల శక్తి అని ఆయన అన్నారు.తెలంగాణ వ్యవసాయ రంగంలోనూ ఇంజనీరింగ్, సాంకేతిక పరిజ్ఞానం ప్రాధాన్యత పెరుగుతోందని కేటీఆర్ అన్నారు. వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలో ముందంజలో ఉందని, భారీ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టుల నిర్మాణం వెనుక ఇంజనీర్ల నైపుణ్యం ఉందన్నారు.ప్రపంచం మొత్తం ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చుట్టూ తిరుగుతోందని కేటీఆర్ అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న సమయంలో యువత కొత్త విషయాలను నేర్చుకోవడంతో పాటు భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.

దేశ రాజకీయాలు సైతం ఇప్పుడు జెన్-జీ చుట్టూ తిరుగుతున్నాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని, వారు తమ ఆలోచనలు, శక్తి, ప్రతిభను దేశ ప్రగతికి వినియోగించాలని అన్నారు.యువత శక్తికి ఇటీవల చోటుచేసుకున్న అనేక ఉద్యమాలు, పరిణామాలు నిదర్శనమని కేటీఆర్ అన్నారు. జంతర్ మంతర్ వద్ద యువత చేపట్టిన ఆందోళనలు దేశవ్యాప్తంగా ప్రభావం చూపించాయని ఆయన పేర్కొన్నారు. యువతలో ఉన్న శక్తిని, సామాజిక చైతన్యాన్ని ఎవరూ తక్కువగా అంచనా వేయలేరన్నారు.జీవితంలో రిస్క్ తీసుకోకుండా గొప్ప విజయాలు సాధించడం సాధ్యం కాదని కేటీఆర్ అన్నారు. ఎదురుదెబ్బలు, వైఫల్యాలు ఎదురుకాకుండా ఏదీ సాధించలేమని, ప్రతి వైఫల్యం నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు"గొప్ప కలలు కనండి.. ఆ కలలను సాకారం చేసుకోండి," అని కేటీఆర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. తమపై తాము నమ్మకం ఉంచుకుని, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ దేశ భవిష్యత్తును నిర్మించే బాధ్యతను యువత తీసుకోవాలని ఆయన అన్నారు.గ్రాడ్యుయేషన్ పట్టాలు అందుకున్న విద్యార్థులందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, వారి భవిష్యత్ ప్రయాణం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

## 2 సీటర్ విమాన ప్రమాద మృతులు భారతీయ యువకులుగా గుర్తింపు

లండన్: తూర్పు ఇంగ్లాండ్‌లోని ఎస్సెక్స్ ప్రాంత ఒంగర్ పట్టణం వద్ద గత జూన్ నెల 30వ తేదీన జరిగిన 2 సీటర్ సెస్నా విమాన



ప్రమాదంలో మృతులను భారతీయ యువకులుగా గుర్తించినట్లు పోలీసులు గురువారం వెల్లడించారు. ఈ విమానాన్ని పైలట్ దయాన్ పటేల్ (26) నడపగా, వంశీ మండల (24) అనే విద్యార్థి అందులో ప్రయాణించారు. వంశీ యూనివర్సిటీ చదువు పూర్తిచేసుకున్న సందర్భాన్ని వేడుకగా జరుపుకొనేందుకు చిన్నపాటి విమానయాత్రగా వీరు నార్త్ వీల్డ్ ఎయిర్‌ఫీల్డు నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే ఈ ప్రమాదం జరిగినట్లుగా ఎస్సెక్స్ పోలీస్ డిటెక్టివ్ చీఫ్ సూపరింటెండెంట్ మోర్గాన్ క్రోనిన్ తెలిపారు. తీవ్రగాయాలతో యువకులు ఇద్దరూ అక్కడికక్కడే మరణించినట్లు పేర్కొన్నారు. బాధిత కుటుంబాలు ఈ కేసు విచారణకు వర్చువల్ పద్ధతిలో హాజరయ్యాయి.

## జలమండలిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

=====================================

హైదరాబాద్ ఆగస్టు 15 జన తెలంగాణ



జలమండలిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్నిదేశభక్తి స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన ఈ వేడుకలకు ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. జలమండలి వినియోగదారులు, ఉద్యోగులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు, ఉద్యోగులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి గీతాల ఆలాపనతో కార్యాలయ ప్రాంగణం జాతీయ స్ఫూర్తితో మార్మోగింది.ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. ప్రజాసేవలో క్రమశిక్షణ, అంకితభావం, సమగ్రత, సమష్టి బాధ్యత అత్యంత కీలకమని పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రజలకు మెరుగైన తాగునీరు, మురుగునీటి నిర్వహణ సేవలు అందించడంలో ప్రతి ఉద్యోగి మరింత బాధ్యతతో, ప్రజాకేంద్రిత దృక్పథంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి రీజియన్ ఈడీ ఎస్. పంకజ, హైదరాబాద్ రీజియన్ ఈడీ సమ్రాట్ అశోక్, సైబరాబాద్ రీజియన్ ఎం. సంతోష్, టెక్నికల్ డైరెక్టర్ డి. సుదర్శన్, పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ఆపరేషన్స్--1 డైరెక్టర్ వాస సత్యనారాయణ, ఆపరేషన్స్--3 డైరెక్టర్ బి. నారాయణ, ఆపరేషన్స్--2 డైరెక్టర్ ఎం. ప్రభు, రెవెన్యూ డైరెక్టర్ ఎస్. కిరణ్ కుమార్, ప్రాజెక్ట్స్ డైరెక్టర్ బి. మహేష్ కుమార్, ఫైనాన్స్ డైరెక్టర్ కేదారేశ్వరి, చీఫ్ జనరల్ మేనేజర్లు, జనరల్ మేనేజర్లు, సీనియర్ అధికారులు, ఉద్యోగులు, తెలంగాణ జలమండలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి, యూనియన్ నాయకులు, ఇతర కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

హైదరాబాద్ ఆగస్టు 15 జన తెలంగాణ



భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం ప్రపంచంలోని ఎన్నో దేశాలకు ఆదర్శనీయమని మార్గదర్శకమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక కరీంనగర్ లోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించినటువంటి స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి భరతమాత మరియు గాంధీజీ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. భారతదేశం లో అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నదని ప్రత్యేకంగా వ్యవసాయ రంగంలో, మౌళిక సదుపాయాలలో ముందంజలో నిలుస్తున్నదని తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాలని వాటిని సాధించి సమాజంలో అత్యుత్తమ ఖ్యాతిని సొంతం చేసుకోవాలని వారు సూచించారు. ప్రధానమంత్రి వర్యులు నరేంద్ర మోడీ గారు భారత దేశ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తున్నారని మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమ ఫలితాలు సాధిస్తుందని మరియు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నదని చెప్పారు.అల్ఫోర్స్ విద్యా సంస్థలు సైతం ప్రతి సంవత్సరం రెట్టింపు ఫలితాలు సాధిస్తున్నదని మరియు ప్రముఖ విద్యాసంస్థల్లో విద్యార్థులు సీట్లను సాధిస్తూ అల్ఫోర్స్ ఖ్యాతిని రెట్టింపు చేస్తున్నారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారువేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధానంగా భిన్నత్వంలో ఏకత్వం, పిరమిడ్స్, జాతీయ నాయకుల వేషధారణలు, తదితర నృత్య ప్రదర్శనలు ఆలోచింపజేసింది. అదేవిధంగా వేడుకలను పురస్కరించుకొని నిర్వహించినటువంటి పలు ప్రతిభా:పాటవ పోటీలలో ఉ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## యూఏఈ నుంచి ఇరాన్‌కు రహస్యంగా...

### 2 టన్నుల బంగారం, 3 బిలియన్ డాలర్ల నగదు?

ఈటీవీ భారత్: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) తన దేశ బ్యాంకుల్లో స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులను భారీ మొత్తంలో విడుదల చేసినట్లు సమాచారం. ఇందులో రెండు టన్నుల బంగారం కూడా ఉందని టెహ్రాన్‌కు చెందిన అధికారిక వర్గాలు చెబుతున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు, దౌత్య ప్రయత్నాలు



నిలిచిపోవడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇప్పట్లో చల్లారే సూచనలు కనిపించడం లేదు. ఈ తరుణంలో యూఏఈ ఈ కీలక నిర్ణయం తీసుకోవడం గమనార్హం. భవిష్యత్తులో అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం జరిగితే, ఇరాన్ తమ దేశంపై ఎలాంటి దాడులు చేయకుండా ఉండేందుకే యూఏఈ ఈ వ్యూహాత్మక చర్యలు చేపట్టినట్లు నిపుణులు భావిస్తున్నారు. ఖతార్, టెహ్రాన్ వర్గాల సమాచారం ప్రకారం, ఆగస్టు 11, 12 తేదీల్లో అబుదాబి నుంచి ప్రత్యేక విమానాలు ఇరాన్‌లోని మెహరాబాద్ విమానాశ్రయం, కరాజ్ పయామ్ విమానాశ్రయాలకు వెళ్లాయి. ఈ విమానాలు అక్కడ కేవలం ఒక గంట మాత్రమే ఉండి, తిరిగి యూఏఈకి చేరుకున్నాయి. అందులో ఒక విమానం జూన్ 8న కూడా అబుదాబి నుంచి మెహరాబాద్‌కు వెళ్లింది. ఆ సమయంలో దాదాపు 3 బిలియన్ డాలర్ల (సుమారు రూ.25వేల కోట్లు) నగదును ఇరాన్‌కు బదిలీ చేసినట్లు ప్రముఖ న్యూస్ ఏజెన్సీ రాయిటర్స్ పేర్కొంది. తాజాగా పంపిన బంగారం (సుమారు రూ.2,300 కోట్ల విలువైనది), నగదు కూడా యూఏఈ బ్యాంకుల్లో లాక్ అయిన ఇరాన్ సొత్తేనని తెలుస్తోంది. అమెరికా విధించిన కఠినమైన ఆంక్షల వల్ల ఇరాన్ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో ఉంది. ఇలాంటి సమయంలో యూఏఈ నుంచి పెద్ద మొత్తంలో నగదు, బంగారం అందడం ఇరాన్‌కు పెద్ద ఊరటనిచ్చే విషయమేనని విశ్లేషకులు చెబుతున్నారు.

# ప్రముఖ దర్శకుడు దేవ కట్టా సమర్పణలో రూపొందుతోన్న రా, రస్టిక్, రొమాంటిక్ కామెడీ చిత్రం 'జో జో'

**జన తెలంగాణ సినిమా**

వైవిధ్యంగా, సీరియస్‌గా, ఆలోచింపజేసే కథలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ దర్శకుడు దేవ కట్టా ఇప్పుడు పూర్తిగా భిన్నమైన జోనర్లోకి అడుగుపెడుతున్నారు. ఆయన సమర్పణలో రూపొందనున్న రా, రస్టిక్, రొమాంటిక్ కామెడీ చిత్రం 'జో జో'. జొన్నగిరిలోని అల్ట్రా రూరల్ డైమండ్ ఫీల్డ్స్ నేపథ్యంలో ఈ సినిమా సాగుతుంది. 'మయసభ' చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న కిరణ్ జయ్ కుమార్ ఈ చిత్రానికి కథ అందించడంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేమ, కొత్త జీవితంపై ఆశలు, జీవితంలో ఎదగాలనే తపన.. మెరుగైన జీవితం కోసం మనుషులు ఎంత దూరమైన వెళ్లే తీరుని వ్యంగ్య హాస్యంతో 'జో జో' చిత్రంలో ఆవిష్కరించబోతున్నారు.

ఎండిపోయిన జొన్నగిరి డైమండ్ ఫీల్డ్స్‌లో ఇద్దరు పేద యువకులు, ఒక ధైర్యమైన యువతి తమ జీవితాలను ఒక్కసారిగా మార్చేయగల ఓ వజ్రం కోసం వేట మొదలుపెడతారు. ఆ ఒక్క వజ్రం దొరికితే తమ కష్టాలన్నీ తీరిపోతాయని, జీవితాలు మారిపోతాయని వారు ఆశపడతారు. అయితే డబ్బు కోసం మొదలైన వారి వేట అంత సులభంగా సాగదు. ప్రేమ, సరదా సంఘటనలు, అత్యాశ, మోసం, ప్రమాదాలు.. ఇలా ఊహించని పరిణామాలతో వారి ప్రయాణం గందరగోళంగా మారుతుంది. ఎప్పుడేం జరుగుతుందో ఊహించలేని మలుపులతో ఆ వజ్రం కోసం సాగించే వేట మరింత ఆసక్తికరంగా మారుతుంది. ఈ క్రమంలో అక్కడి విచిత్రమైన మనుషులు, పరిస్థితుల చుట్టూ 'జో జో' ఓ భిన్నమైన, నేటివిటీతో కూడిన రొమాంటిక్ కామెడీగా తెరకెక్కుతోంది.

శుక్రవారం రోజున మేకర్స్ టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ రిలీజ్ చేశారు. దీన్ని గమనిస్తే.. రా అండ్ ఎర్తీ నేచర్‌ను ప్రతిబింబించేలా, పచ్చి నేటివిటీతో కూడిన విజువల్స్‌తో పోస్టర్‌ను రూపొందించారు. జొన్నగిరి ప్రాంతపు ల్యాండ్‌స్కేప్‌ను బ్యాక్‌డ్రాప్‌గా చూపిస్తూ, పోస్టర్‌లో ప్రధాన పాత్రను ప్రత్యేకంగా హైలైట్ చేశారు. అలాగే "హెచ్చరిక: మనోభావాల బ్యాచ్ దూరంగా ఉండండి!" అంటూ సరదాగా ఇచ్చిన వార్నింగ్‌తో సినిమాకు ఉన్న డిఫరెంట్ కామెడీ టోన్‌ను మేకర్స్ స్పష్టం చేశారు. ప్రేమ, కామెడీని ఎలాంటి హద్దులు, దాపరికాలు లేకుండా తమదైన శైలిలో చూపించబోతున్నామనే సంకేతాన్ని ఈ హెచ్చరిక ఇస్తోంది.

'జో జో' చిత్రాన్ని విజయం బ్యానర్‌పై విజయ్ కృష్ణ లింగమనేని నిర్మిస్తున్నారు. కిరణ్ జయ్ కుమార్ కథ, స్క్రీన్‌ప్లే, మాటలు అందించడంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. మయసభ తర్వాత వీరి కాంబోలో వస్తోన్న సినిమా ఇది. ఇందులో కృష్ణ కమల్ 'శీను'..మాహీ శ్రీ 'సుప్రజ' పాత్రల్లో అలరించనున్నారు. ఫణీంద్ర దేవరపల్లి వెంకటేష్‌గా, ప్రభావతి విజయమ్మగా, మహబూబ్ బాషా సూరిగా, సతీష్ దేవట్టే తంజోర్ రంగసామిగా, పూడూరు శరత్ బాబు రమణగా, మకరంద్ దేశ్‌పాండే ముఖేష్ షాగా కనిపించనున్నారు. టెక్నికల్‌గా రోహిత్ కుమార్ సినిమాటోగ్రాఫర్‌గా, మహేష్ శంకర్ సంగీత దర్శకుడిగా, మాధవ్ కుమార్ గుళ్లపల్లి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. రెహమాన్, శ్రీనివాస్ మౌళి, రామచంద్ర సాహిత్యాన్ని అందిస్తున్నారు.

'జో జో'మూవీపై ఆసక్తి పెంచే ప్రధాన అంశం.. ఈ సినిమా ప్రెజెంటేషన్‌లో కనిపించే భిన్నమైన కాంబినేషన్. సాధారణంగా సీరియస్, ఆలోచింపజేసే కథలతో సినిమాలు తెరకెక్కించే దేవ కట్టా, పూర్తిగా భిన్నమైన రూరల్ నేటివిటీ, విచిత్రమైన పాత్రలు,




ప్రేమ, కామెడీతో కూడిన సినిమాను సమర్పిస్తుండటం ఆసక్తికరంగా మారింది. దీనికి తోడు డైమండ్ కోసం జరిగే వేటను కథాంశంగా ఎంచుకోవడం, కిరణ్ జయ్ కుమార్ అనే కొత్త క్రియేటివ్ వాయిస్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తుండటంతో 'జో జో'పై మొదటి నుంచే క్యూరియాసిటీ క్రియేట్ అవుతోంది.

కరువు పరిస్థితులతో ఉన్న గ్రామీణ నేపథ్యం, ఊహించని విధంగా వజ్రం కోసం జరిగే అన్వేషణ, అదృష్టం కోసం కలలు కనే పాత్రలు.. ఆ కలలను సాకారం చేసుకునే క్రమంలో ఎదురయ్యే సమస్యలతో 'జో జో' ఓ డిఫరెంట్ రొమాంటిక్ కామెడీగా తెరకెక్కుతోంది. రా అండ్ రస్టిక్ ఫీల్‌తో ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించబోతోంది. టైటిల్ అనౌన్స్‌మెంట్‌తో సినిమా ప్రమోషనల్ జర్నీ మొదలైంది. సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలతో పాటు రిలీజ్ ప్లాన్స్‌ను త్వరలో వెల్లడించనున్నారు.

నటీనటులు:
కృష్ణ కమల్, మాహి శ్రీ, ఫణీంద్ర దేవరపల్లి, ప్రభావతి, మహబూబ్ బాషా, సతీష్ దేవట్టే తంజోర్, పూడూరు శరత్ బాబు, మకరంద్ దేశ్‌పాండే తదితరులు

సాంకేతిక వర్గం:
బ్యానర్: విజయం
సమర్పణ: దేవ కట్టా
నిర్మాత: విజయ్ కృష్ణ లింగమనేని
కథ, కథనం, మాటలు, దర్శకత్వం: కిరణ్ జయ్ కుమార్
సినిమాటోగ్రఫీ: రోహిత్ కుమార్
సంగీతం: మహేష్ శంకర్
ఎడిటర్: మాధవ్ కుమార్ గుళ్ళపల్లి
పాటలు: రెహమాన్, శ్రీనివాస్ మౌళి, రామచంద్ర
పి.ఆర్.ఒ: ఎస్.కె.నాయుడు-ఫణి(బియాండ్ మీడియా)

# హిట్ మెషీన్ అడివి శేష్ చేతుల మీదుగా 'అ' ఫస్ట్ లుక్ విడుదల..

**జన తెలంగాణ సినిమా**

రాహుల్ విజయ్ ఇంటెన్స్ అవతార్‌తో ఆకట్టుకుంటున్న థ్రిల్లర్!

ప్యాషనేట్ ప్రొడక్షన్ హౌస్‌లు స్టార్ బాక్స్ స్టోరీస్, రిప్పుల్ స్లైడ్ స్టూడియోస్ తొలిసారిగా ఓ ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. రాహుల్ విజయ్, అర్చన అయ్యర్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని కనకరావు తొనంగి, అభిషేక్ , ప్రముఖ ఎడిటర్-డైరెక్టర్ గ్యారీ దీస నిర్మిస్తున్నారు. సాయి బాలి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం త్వరలోనే గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మోస్ట్ అవైటెడ్ టైటిల్, ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేయడంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది.

ఈ చిత్రానికి 'అ' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను హిట్ మెషీన్ అడివి శేష్ ఆవిష్కరించారు. టైటిల్‌ను ఇంట్రెస్టింగ్‌గా ప్రజెంట్ చేయడంతో విడుదలైన వెంటనే అందరి దృష్టిని ఆకర్షించింది. టైటిల్ చుట్టూ 'అమ్మాయి, అదృశ్యం, అన్వేషణ' అనే పదాలను పొందుపరిచారు. అమ్మాయిలు అదృశ్యం కావడం, ఆ తర్వాత జరిగే దర్యాప్తు చుట్టూ కథ తిరుగుతుందని ఈ పదాలు సూచిస్తున్నాయి. ఇక 'అనుమానం, అసాంఘికం, అమానుషం' వంటి పదాలు కథలో కనిపించేదానికంటే మరింత ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయనే క్యూరియాసిటీని పెంచుతున్నాయి.

ఆలోచింపజేసే పదాలతో రూపొందించిన ఈ ఇంట్రెస్టింగ్ టైటిల్ డిజైన్ విడుదలకు ముందే సినిమాపై ఆసక్తిని పెంచింది. ఇక ఫస్ట్ లుక్ ఈ క్యూరియాసిటీని మరింత పెంచింది. రాహుల్ విజయ్ ఓ ప్రదేశంలో చేతిలో లాఠీ పట్టుకుని కూర్చుని కనిపిస్తున్నారు. ఆయన చుట్టూ నేలంతా రక్తపు మరకలతో కనిపిస్తోంది. ఈ ఇంటెన్స్ విజువల్‌కు బ్యాక్‌గ్రౌండ్‌లో చార్మినార్ కనిపించడం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. దీంతో ఈ థ్రిల్లర్ కథ హైదరాబాద్ నేపథ్యంగా సాగుతుందని అర్థమవుతోంది.

రాహుల్ విజయ్ స్ట్రైకింగ్ లుక్, ఫస్ట్ లుక్‌లో కనిపిస్తున్న డార్క్ అండ్ సస్పెన్స్‌ఫుల్ వాతావరణం సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. అర్చన అయ్యర్ రాహుల్ విజయ్ సరసన కథానాయికగా నటిస్తున్నారు. సాయి బాలి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తుండగా, మోనిష్ భూపతి రాజు సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. అభినవ్ వి. కునపరెడ్డి కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తూ ఎడిటింగ్ బాధ్యతలను గ్యారీ దీసతో కలిసి నిర్వహిస్తున్నారు.

ఇంట్రెస్టింగ్ టైటిల్, క్యూరియాసిటీని పెంచే టైటిల్ డిజైన్, ఆకట్టుకునే ఫస్ట్ లుక్‌తో పాటు సాధారణ మిస్సింగ్ గర్ల్స్ థ్రిల్లర్‌కు భిన్నంగా, వైవిధ్యమైన కథ, కథనాలతో మరింత లోతైన కథను చెప్పబోతున్నట్లు 'అ' ఇప్పటికే ఆసక్తిని రేకెత్తిస్తోంది. మిస్టరీ, ఇన్వెస్టిగేషన్, సస్పెన్స్‌తో పాటు ఫస్ట్ లుక్ ద్వారా పరిచయం చేసిన ఇంటెన్స్ విజువల్ వరల్డ్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. త్వరలోనే 'అ' గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఈ ఆసక్తికరమైన థ్రిల్లర్‌కు సంబంధించిన మరిన్ని వివరాల కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

నటీనటులు: రాహుల్ విజయ్, అర్చన అయ్యర్, జాన్ విజయ్, సుధర్శన్, మిర్చి కిరణ్, బిత్తిరి సత్తి, దయానంద్ రెడ్డి.

సాంకేతిక బృందం:
దర్శకుడు: సాయి బాలి
నిర్మాతలు: కనకరావు తొనంగి, అభిషేక్, గ్యారీ దీస
బ్యానర్లు: స్టార్ బాక్స్ స్టోరీస్, రిప్పుల్ స్లైడ్ స్టూడియోస్
కో-ప్రొడ్యూసర్: అభినవ్ వి. కునపరెడ్డి
సంగీత దర్శకుడు: శ్రీచరణ్ పాకాల
డీఓపీ: మోనిష్ భూపతి రాజు
ఎడిటర్లు: అభినవ్ వి. కునపరెడ్డి, గ్యారీ దీస
డీఐ: సారథి స్టూడియోస్
వీఎఫ్ఎక్స్: జాయింట్ ఫ్యామిలీ ఫిల్మ్స్
పీఆర్వో: మడూరి మధు -- ధీరజ్ -ప్రసాద్
డిజిటల్ మీడియా: విష్ణు తేజ్ పుట్టా

# నాన్నగారికి అందరూ ఆశీర్వదించినట్లే నన్ను కూడా ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను: మేఘాంశ్ శ్రీహరి

**జన తెలంగాణ సినిమా**

శనివారం (ఆగస్ట్ 15) స్వర్గీయ నటుడు శ్రీహరి జయంతి. ప్రతీ ఏడాదిలాగానే ఆయన జయంతిని బాచుపల్లిలోని మండపం దగ్గర ఘనంగా నిర్వహించారు. ఇదే ప్రాంతంలోనే శ్రీహరి కుమార్తె అక్షర స్మారక ప్రాంతం కూడా ఉంటుంది. శ్రీహరి జయంతి నిర్వహణ కార్యక్రమంలో శాంతి శ్రీహరి, హీరో మేఘాంశ్ శ్రీహరి, శశాంక్ శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా..

హీరో మేఘాంశ్ శ్రీహరి మాట్లాడుతూ "ఈరోజు నాన్నగారి 62వ బర్త్ డే. ఆయన జయంతిని నిర్వహించాం. ఈ మండపంలోనే చెల్లి అక్షరకు చెందిన స్మారకం కూడా పక్కనే ఉంటుంది. నాన్నగారి జయంతి సందర్భంగా నేను నటించిన ఆస్మాన్ సినిమా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. నాన్నగారికి అందరూ ఆశీర్వదించినట్లే నన్ను కూడా ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. అందరికీ విష్ యు హ్యాపీ ఇండిపెండెన్స్ డే" అన్నారు.

శాంతి శ్రీహరి మాట్లాడుతూ "ఈరోజు బావ(శ్రీహరి) 62వ పుట్టినరోజు. ఆయన ఈరోజు మన మధ్య లేకపోయినా ఎప్పటికీ మన హృదయంలోనే ఉంటాడు. అలాగే అందరికీ సాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు" అన్నారు.

# మరో చిత్రానిర్మాణంపై"మోజు" పడిన రామసత్యనారాయణ

**జన తెలంగాణ సినిమా**



సినిమా నిర్మాణం అంటే ఆయనకు ప్యాషన్ కాదు. ఒక "అబ్సెషన్". అందువల్లే అతి తక్కువ కాలంలో నిర్మాతగా "సెంచరీ" కొట్టి డబుల్ సెంచరీ దిశగా ముందుకు సాగుతున్నారు భీమవరం టాకీస్ అధినేత తుమ్మలపల్లి రామసత్యనారాయణ. ఈ క్రమంలో ఈ శతాధిక చిత్ర నిర్మాత మరో చిత్ర నిర్మాణం కోసం సన్నాహాలు చేస్తున్నారు.

ఈసందర్భంగా తుమ్మలపల్లి మాట్లాడుతూ..."మా భీమవరం టాకీస్ పతాకంపై 122వ చిత్రంగా సెట్స్ పైకి వెళ్లనున్న చిత్రానికి 'మోజు" అనే టైటిల్ ఖరారు చేశాం. ఈ చిత్రానికి ప్రేరణ మా ఆర్జీవి. ఈమధ్య ఆయన్ని ముంబైలో కలిసినప్పుడు... ప్రపంచవ్యాప్తంగా సంచలన విజయం సాధిస్తున్న "ది అబ్సెషన్" తరహాలో ఓ చిత్రం చేయమని నాకు సూచించారు. మన ఇండియన్ కరెన్సీలో కేవలం 6 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కి, ఇప్పటికి 4 వేల కోట్ల పైచిలుకు వసూళ్లు సాధించిన ఈ చిత్రం స్ఫూర్తితో ఓ పాన్ ఇండియా సినిమా కోసం చేస్తున్న కథాచర్చలు దాదాపుగా ఓ కొలిక్కి వచ్చాయి. త్వరలో అన్ని వివరాలు తెలియజేస్తాం" అని అన్నారు!!

# స్వాతంత్ర్య దినోత్సవం.. నాకు పండగలాంటిది: రకుల్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆర్మీ కుటుంబంలో జన్మించిన తనకు ఆగస్టు 15 అంటే ఎనలేని అభిమానమని తెలిపారు.

రకుల్ తండ్రి కుల్విందర్ సింగ్.. భారత సైన్యంలో కల్నల్‌గా విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందారు. ఆయన బదిలీల కారణంగా రకుల్ బాల్యమంతా బోర్డర్ ఏరియాల్లో, ఆర్మీ వాతావరణంలోనే గడిచింది. "ఆర్మీ కుటుంబంలో పుట్టిన నాకు స్వాతంత్ర్య దినోత్సవం అంటే సాధారణ సెలవురోజు కాదు.. అదో పెద్ద పండగ. నేను దిల్లీలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నాను. ఆగస్టు 15న.. మా పాఠశాలలో జరిగిన వేడుకలు నా జీవితంలో అత్యుత్తమ జ్ఞాపకాలుగా నిలిచిపోయాయి. పాఠశాల రోజుల్లో దేశభక్తి గీతాల పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొనేదాన్ని. దేశం కోసం పాటలు పాడడం ఎంతో గర్వంగా అనిపించేది " అని రకుల్ ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు.

చరిత్ర నుంచి వెండితెరపైకి.. దేశభక్తి నేపథ్యంలో ముస్తాబవుతున్న చిత్రాలివే

రకుల్ సినిమాల విషయానికొస్తే.. దర్శకుడు నితేశ్ తివారీ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తోన్న 'రామాయణ' చిత్రంలో ఓ పాత్ర పోషిస్తున్నారు. ఇందులో ఆమె 'శూర్పణఖ'గా కనిపించనున్నారు.



# 'ది ఇండియన్ బార్డర్' మంచి విజయం సాధించాలి.. 'జిందా రహేన్ తో డ్యూటీ' సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో మేజర్ ఎస్పీఎస్ ఒబేరాయ్

**జన తెలంగాణ సినిమా**



ఆర్ట్ ఇన్ హార్ట్ క్రియేషన్స్ బ్యానర్ మీద నివేద్య రెడ్డి నిర్మాణంలో డి.ఎస్. బాషా తెరకెక్కిస్తున్న చిత్రం 'ది ఇండియన్ బార్డర్'. ఈ సినిమాలో కిరణ్ యార్లగడ్డ, ఆదర్శ్, మురళీ మోహన్, మేఘా శ్రీ, సిందు తులాని ముఖ్య పాత్రలను పోషించారు. ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఈ మూవీ నుంచి ఓ దేశ భక్తి గీతాన్ని విడుదల చేశారు.'జిందా రహేన్ తో డ్యూటీ' అంటూ సాగే ఈ పాట ఉత్తేజాన్ని రేకెత్తించేలా ఉంది. గూస్ బంప్స్ ఇచ్చేలా, నరనరాల్లో దేశభక్తిని రగిల్చేలా ఈ పాట సాగింది. ఇక ఈ పాటకు ఆనంద్ మంత్ర బాణీ, డి.ఎస్. బాషా సాహిత్యం, శరవణ గాత్రం దేశ భక్తి గీతంగా మార్చేసింది. జవాన్ల త్యాగాల్ని, ధైర్య సాహసాల్ని గుర్తు చేసేలా ఈ పాట సాగింది. కె మ్యూజిక్ ఈ మూవీ ఆడియో రైట్స్‌ను దక్కించుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో చిత్రయూనిట్ బిజీగా ఉంది. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లోమేజర్ ఎస్పీఎస్ ఒబేరాయ్ మాట్లాడుతూ .. "దేశం గురించి, సైన్యం గురించి సినిమా తీయడం ఆనందంగా ఉంది. అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. బయటి ఆహారాన్ని తినొద్దు. నాకు సినిమా ఇండస్ట్రీతో ఎలాంటి సంబంధం లేదు. ఈ మూవీ మంచి విజయం సాధించాలి' అని అన్నారు.హీరో, రైటర్ కిరణ్ యార్లగడ్డ మాట్లాడుతూ .. "ది ఇండియన్ బార్డర్' ఈవెంట్ కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. పాలస్తీనా వార్ టైంలో ఈ కథ నాలో పుట్టింది. బాషా గారు ఈ కథకు ఓ స్వరూపాన్ని తీసుకు వచ్చారు. ఎక్స్ ఆర్మీ పర్సన్స్, మీడియా మాకు ఎంతగానో సపోర్ట్ చేసింది. సైనికుడు చేసే త్యాగం, సైనికుడి భార్య చేసే త్యాగాల్ని ఇందులో చూపించాం. మాకు ఈ ప్రయాణంలో సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు.దర్శకుడు డి.ఎస్. బాషా మాట్లాడుతూ .. "ది ఇండియన్ బార్డర్' ఈవెంట్‌కి వచ్చిన ఆర్మీ అధికారులు, మీడియా వారికి థాంక్స్. సైనికుడి త్యాగం, ఆలోచనలు, గొప్పదనం చెప్పేలా ఈ సినిమా ఉంటుంది. అందుకే ఈ పాటను కూడా సైనికుడికి అంకితం చేసేలా తీశాం. మనం ఈ రోజు ఇక్కడ ఇలా సంతోషంగా ఉన్నామంటే.. దానికి కారణం అక్కడ సైనికుడు చేసే త్యాగమే. ఈ జర్నీలో నన్ను సపోర్ట్ చేసిన సుకుమార్ రైటింగ్స్ టీంకు థాంక్స్. కిరణ్ గారు చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. ఇంత మంచి కథ, సినిమాలో భాగం అవ్వడం నాకు సంతోషంగా ఉంది' అని అన్నారు.నిర్మాత నివేద్య రెడ్డి మాట్లాడుతూ .. "ది ఇండియన్ బార్డర్' ఈవెంట్‌కి వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. అందరూ కలిసి ఓ ఫ్యామిలీలా కష్టపడ్డాం. నా తండ్రి కూడా సైనికుడే. ఈ చిత్రంతో మానవ సంబంధాలు, ఎమోషన్స్‌ని చూపించాలని అనుకున్నాం. సైనికులకు అంకితమిచ్చేలా మా సినిమా ఉంటుంది' అని అన్నారు.ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాం గోపాల్ చౌదరి మాట్లాడుతూ .. "కిరణ్ నాకు ఓ మంచి కథను చెప్పారు. దేశ భక్తి మీద చెప్పిన ఈ కథ నాకు చాలా నచ్చింది. కిరణ్ అందరికీ సహాయం చేస్తుంటాడు. అందుకే నేను కిరణ్‌కి, నివేద్య గారికి నా వంతుగా సాయం చేశాను' అని అన్నారు.కొరియోగ్రాఫర్ రమేష్ మాస్టర్ మాట్లాడుతూ .. "జిందా రహేన్ తో డ్యూటీ' పాట చాలా బాగా వచ్చింది. అందరూ ఎంతో ఎనర్జీగా డ్యాన్స్ చేశారు.మ్యూజిక్ డైరెక్టర్ ఆనంద్ మంత్ర మాట్లాడుతూ .. "ది ఇండియన్ బార్డర్' కథ అద్భుతంగా ఉంటుంది. ఆర్ఆర్ చేస్తున్నా. చాలా ఎమోషనల్ సీన్స్ ఉన్నాయి. గొప్ప మెసెజ్ ఉంటుంది. అందరూ ఈ మూవీని యాక్సెప్ట్ చేస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.ఈ మూవీకి నలినికాంత్ కొండపల్లి కెమెరామెన్‌గా, కె. రమేష్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. హర్నాథ్ సింగులూరి, గౌరి శంకర్ నడిపల్లి పాటలకు సాహిత్యాన్ని అందిస్తున్నారు. త్వరలోనే సినిమాకి సంబంధించిన ఇతర అప్డేట్‌లను ప్రకటించనున్నారు.నటీనటులు : కిరణ్ యార్లగడ్డ , ఆదర్శ్, మురళీ మోహన్, మేఘశ్రీ, సింధు తులాని, మాయ మశ్చేంద్ర, ఆదిత్య మీనన్, అజయ్, ఇందు ఆనంద్, ఉమ వూరుకొండ, షాన్, పాషా, తిరుపతి దొరై, రాజేందర్ తదితరులు

సాంకేతిక బృందం
బ్యానర్ : ఆర్ట్ ఇన్ హార్ట్ క్రియేషన్స్
నిర్మాత : నివేద్య రెడ్డి
దర్శకుడు : డి.ఎస్. బాషా
కథ :కిరణ్ యార్లగడ్డ
సంగీతం :ఆనంద్ మంత్ర
కెమెరా : నలినికాంత్ కొండపల్లి
ఎడిటింగ్ : కె. రమేష్
అసోసియేట్ ఎడిటర్ : అనుగోజు రేణుక బాబు
కొరియోగ్రాఫర్ : ఈ. రమేష్ మాస్టర్
లిరిక్స్ : హర్నాథ్ సింగులూరి, గౌరి శంకర్ నడిపల్లి
పీఆర్వో : సాయి సతీష్

# ‘సనాతన ధర్మం’పై నా మాటలు వక్రీకరించారు: అనసూయ పోస్ట్



నటి అనసూయ మరోసారి వార్తల్లో నిలిచారు. ఇటీవల హిందూ ధర్మంపై ఆమె చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. సనాతన ధర్మాన్ని అవమానించారంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ వ్యవహారంపై అనసూయ స్పందిస్తూ ఇన్‌స్టా వేదికగా సుదీర్ఘ పోస్టు పెట్టారు. తన వ్యాఖ్యలను కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించారని, తాను ఏ మత విశ్వాసాలనూ కించపర్చేలా మాట్లాడలేదని వివరణ ఇచ్చారు.నా అనుభవమే వారికో హెచ్చరిక!“నా మాటలను కొందరు కావాలనే వక్రీకరిస్తున్నారు. అందుకే ఈ వివరణ ఇవ్వాల్సి వస్తోంది. నేను మాట్లాడింది కొంతమంది గురించి మాత్రమే. నాపై అభ్యంతర కామెంట్లు చేస్తూ, వ్యక్తిగత దాడులు, బెదిరింపులకు దిగే వాళ్ల గురించే నేను చెప్పాను. అది ఏ మతాన్ని గానీ, వర్గాన్ని గానీ ఉద్దేశిస్తూ చెప్పిన మాట కాదు. నన్ను టార్గెట్ చేస్తున్న వాళ్లకు ఒక విషయం స్పష్టంగా చెప్పాలనుకుంటున్నా. నేను సనాతన ధర్మాన్ని పాటించే హిందువుని. నా ధర్మం, విలువలు, విశ్వాసాల పట్ల నాకు ఎలాంటి చింత లేదు. ధైర్యంగా ఉండటం.. నిజం వైపు నిలబడటం, తప్పును తప్పు అని చెప్పడం, ఎదుటివారిని మనిషిగా గౌరవించడం.. ఇవన్నీ నాకు ధర్మమే నేర్పింది. హనుమాన్ జీ ధైర్యం, బలమే నాకు స్ఫూర్తి. అందువల్ల అన్యాయం జరిగినప్పుడు మాట్లాడకుండా ఉండలేను. నా మాటల నుంచి అసలు విషయం తొలగించి.. సనాతన ధర్మాన్ని అవమానించినట్లుగా వక్రీకరించి ప్రచారం చేయడం సరికాదు. మతం ఆధారంగా నేను ఎవరిపైనా ఓ నిర్ణయానికి రాను. వేధించే వాళ్లను మాత్రమే ప్రశ్నిస్తా. అందువల్ల ఎడిట్ చేసిన క్లిప్‌లు, సగం సగం కథనాల వలలో పడకండి. అన్ని విషయాలు తెలుసుకున్న తర్వాతే ఓ అభిప్రాయానికి రండి” అని అనసూయ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.



# లెఫ్టినెంట్ కల్నల్ గా వెంకీ

లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డిగా ప్రేక్షకుల ముందుకు రానున్నారు కథానాయకుడు వెంకటేశ్. ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో చేస్తున్న మల్టీస్టారర్ చిత్రం కోసమే ఆయనీ కొత్త అవతారమెత్తారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్న సినిమా ఇది. సురేశ్ ప్రొడక్షన్స్, శ్రీమతి అర్చన, జీ స్టూడియోస్ సమర్పిస్తున్నాయి. వెంకీతో పాటు కల్యాణ్‌రామ్ మరో కథానాయకుడిగా నటిస్తున్నారు. చిత్ర పరిశ్రమలోకి వచ్చి వెంకటేశ్ 40ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో శుక్రవారం ఈ సినిమా నుంచి ఆయన ఫస్ట్‌లుక్‌ని విడుదల చేసింది చిత్రబృందం.అందులో తను శక్తిమంతమైన ఆర్మీ అధికారిగా.. ఆకట్టుకునేలా కనిపించారు. లెఫ్టినెంట్ కల్నల్ అయిన ఆయన కౌంటర్ టెర్రరిజం, హోస్టేజ్ నెగోషియేషన్‌లో నిపుణుడిగా కనిపిస్తారని చిత్ర వర్గాలు తెలియజేశాయి. వినోదం, కుటుంబ భావోద్వేగాల మేళవింపుగా రూపొందుతున్న ఈ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. ఇది వచ్చే ఏడాది సంక్రాంతికి రానుంది. ఇందులో వెంకీకి జోడీగా కీర్తి సురేశ్, కల్యాణ్‌రామ్‌కు జంటగా కృతిశెట్టి నటిస్తున్నారు.



# హద్దులు దాటొద్దు.. నా పరువు తీయొద్దు: భార్యకు గోవిందా హెచ్చరిక

ప్రముఖ బాలీవుడ్ నటుడు గోవిందా, ఆయన భార్య సునీతా ఆహూజా మధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. గోవిందా పలువురు కథానాయికలతో సంబంధాలు పెట్టుకొని తనను మోసం చేశారంటూ ఇటీవల సునీత సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం గోవిందాతో కలసి ‘రూప’ సినిమాలో నటిస్తున్న కోమల్ రాణి స్వర్ణకార్ తోనూ ఆయనకు సంబంధం ఉందంటూ సునీత వ్యాఖ్యానించారు. దీనిపై తాజాగా గోవిందా స్పందించారు. తన పరువుప్రతిష్ఠలకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేయకుండా హద్దుల్లో ఉండాలంటూ హెచ్చరించారు. “చాలా కాలం తరువాత నేను ఓ సినిమా చేస్తున్నాను. ఇలాంటి సమయంలో నువ్వు నా పరువు తీసేందుకు, నాకు అభిమానుల మద్దతు లేకుండా చేయడానికి, ఈ సినిమాతో నేను నష్టపోయేలా చేయడానికి ప్రయత్నిస్తున్నావు. నువ్వు ఫుడ్ షో చేస్తున్నప్పుడు నా సపోర్ట్ కోసం నన్ను ఆ కార్యక్రమానికి ఆహ్వానించావు. అది నీ హక్కు. కానీ నేను ఓ ప్రాజెక్టును మొదలుపెట్టిన సమయంలో ఇలా చేయడం సరికాదు. సామాన్య కుటుంబం నుంచి ఇండస్ట్రీకి వచ్చినవారిని(కోమల్‌రాణి స్వర్ణకార్‌ను ఉద్దేశించి) ఇలా అవమానపరిచి, భయపెట్టి వారు బలవంతంగా ఇక్కడి నుంచి వెళ్లిపోయేలా చేయొద్దు. నీ వెనుక ఓ గ్యాంగ్ ఉంది. వాళ్ల అండతో నువ్వు రెచ్చిపోయి మాట్లాడొద్దు. నీకు మళ్లీ నా మద్దతు అవసరమయ్యే రోజు రావొచ్చు. కాబట్టి దయచేసి పాడ్‌కాస్ట్‌లలో ఇలా బహిరంగంగా హద్దుమీరి వ్యాఖ్యలు చేయొద్దు సునీతాజీ! థ్యాంక్యూ” అని గోవిందా పేర్కొన్నారు.

# సంక్రాంతి బరిలో ‘సంబరాల ఏటిగట్టు’.. సాయితేజ్ మూవీ విడుదల ఖరారు




హైదరాబాద్: సాయిదుర్గా తేజ్ కథానాయకుడిగా రోహిత్.కె.పి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ ‘సంబరాల ఏటి గట్టు’ . ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై కె.నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ విడుదల తేదీ ఖరారైంది. సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది జనవరి 12న సినిమాను విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది.‘రూ.125 కోట్ల వ్యయంతో పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్న చిత్రమిది. సాయిదుర్గా తేజ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్ట్. పీరియాడిక్ కథతో ప్రేక్షకులకు ఓ గొప్ప అనుభవాన్ని పంచేలా తెరకెక్కిస్తున్నాం. భారీ హంగులతో చిత్రీకరిస్తున్న ఈ మూవీ తెలుగుతోపాటు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లోవిడుదల కానుంది’ అని సినీ వర్గాలు తెలిపాయి. జగపతిబాబు, సాయికుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ల తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి బి.అజనీశ్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు.

# ఆ విషయంలో నా భార్య లావణ్యకు థాంక్స్ చెప్పాలి: వరుణ్ తేజ్




‘కొరియన్ కనకరాజు’ సినిమాతో విజయాన్ని అందుకున్నారు నటుడు వరుణ్ తేజ్ . ఆయన ప్రధానపాత్రలో మేర్లపాక గాంధీ తెరకెక్కించిన ఈ సినిమా హిట్ టాక్ తెచ్చుకోవడంతో తాజాగా వైజాగ్‌లో సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ.. ‘ఏడేళ్లుగా సినిమాలు సరిగ్గా లేకపోవడం వల్ల బాధపడ్డా. నన్ను నా కంటే ఎక్కువ నమ్మిన నా భార్య లావణ్యకు థ్యాంక్స్’ అని అన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం.. నాకు పండగలాంటిది:



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆర్మీ కుటుంబంలో జన్మించిన తనకు ఆగస్టు 15 అంటే ఎనలేని అభిమానమని తెలిపారు. రకుల్ తండ్రి కుల్విందర్ సింగ్.. భారత సైన్యంలో కల్నల్‌గా విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందారు. ఆయన బదిలీల కారణంగా రకుల్ బాల్యమంతా బోర్డర్ ఏరియాల్లో, ఆర్మీ వాతావరణంలోనే గడిచింది. “ఆర్మీ కుటుంబంలో పుట్టిన నాకు స్వాతంత్ర్య దినోత్సవం అంటే సాధారణ సెలవురోజు కాదు.. అదో పెద్ద పండగ. నేను దిల్లీలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నాను. ఆగస్టు 15న.. మా పాఠశాలలో జరిగిన వేడుకలు నా జీవితంలో అత్యుత్తమ జ్ఞాపకాలుగా నిలిచిపోయాయి. పాఠశాల రోజుల్లో దేశభక్తి గీతాల పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొనేదాన్ని. దేశం కోసం పాటలు పాడడం ఎంతో గర్వంగా అనిపించేది ” అని రకుల్ ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. చరిత్ర నుంచి వెండితెరపైకి.. దేశభక్తి నేపథ్యంలో ముస్తాబవుతున్న చిత్రాలివే రకుల్ సినిమాల విషయానికొస్తే.. దర్శకుడు నితేశ్ తివారీ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తోన్న ‘రామాయణ’ చిత్రంలో ఓ పాత్ర పోషిస్తున్నారు. ఇందులో ఆమె ‘శూర్పణఖ’గా కనిపించనున్నారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775